


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


ఐసీసీ కంటే ఏ దేశం పెద్దది కాదు




సంపుటి : 14 | సంచిక :76 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 16-03-2026 | పేజీలు :12 | వెల :03/-


## అన్ని మతాలు కలిసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి



రాష్ట్రంలో అన్ని మతాలకు చెందిన ప్రజలు కలిసికట్టుగా సోదరభావంతో జీవిస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా విలువలను గుర్తుచేసే పవిత్ర సమయం అని పేర్కొన్నారు. నెల రోజులపాటు ఆత్మశుద్ధితో జీవిస్తూ ఇతరులకు సహాయం చేయడం, పరస్పర సత్సంబంధాలను కొనసాగించడం రంజాన్ మాసం యొక్క గొప్పతనమని ఆయన అన్నారు. సమాజంలో ఐక్యత, సఖ్యత పెంపొందించడంలో ఈ పండుగ ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మైనారిటీలకు అవకాశాలు కల్పించేందుకు అనేక చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## 'పుట్టా'కు టిడిపి షోకాజ్ నోటీసులు



తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్‌కుమార్ యాదవ్‌కు టిడిపి షోకాజ్ నోటీసులు అందించింది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు ఆదివారం మహేష్‌కు ఈ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని మోయినాబాద్ ఫాంహౌస్‌లో శనివారం జరిగిన ఘటనలో మత్తు పదార్థాలు తీసుకున్నారని వచ్చిన ఆరోపణలను, మీడియాలో విస్తృతంగా వచ్చిన కథనాలను పార్టీ అధిష్టానం సీరియస్‌గా తీసుకుందని తెలిపారు. ఈ పరిణామాలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని గమనించినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పూర్తి వివరణను తక్షణం అందించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించిందని వెల్లడించారు.

## మోగిన ఎన్నికల నగారా



తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఇసి షెడ్యూల్ విడుదల.పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు. మిగిలిన రాష్ట్రాల్లో ఒకే విడతలో పోలింగ్. ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు.

## 'ఉపాధి' పథకాన్ని ఎత్తేసేందుకు కుట్ర





మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని దశల వారీగా ఎత్తివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు.కొమరాడ మండలం డంగభద్ర గ్రామంలో ఆదివారం ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రను నిర్వహించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగల దాలినాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగించారు.

## రైతు భరోసా నిధుల విడుదలకు సిద్ధం



తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద తొలి విడత నిధులను ఈ నెల 22న విడుదల చేయాలని నిర్ణయించింది. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయనున్నారు. రైతులకు ఆర్థిక సహాయం త్వరగా అందేలా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతులకు ఆర్థిక సహాయం సమయానికి అందేలా విడతల వారీగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు.

## ఖర్గ్ ద్వీపంపై మరిన్ని దాడులు చేస్తాం :ట్రంప్



వాషింగ్టన్ : ఖర్గ్ ద్వీపంలోని చమురు ఎగుమతి కేంద్రంపై మరిన్ని దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి రక్షణ కోసం యుద్ధనౌకలను పంపాలని మిత్రదేశాలను కోరారు. అమెరికా దాడులతో ఖర్గ్ ద్వీపంలోని చాలా భాగం ధ్వంసమైందని, మరిన్ని దాడులు జరగవచ్చని అన్నారు. శనివారం ఆయన జాతీయ మీడియాతో మాట్లాడారు. ఖర్గ్ ద్వీపంపై మరిన్ని దాడులు జరగొచ్చని ట్రంప్ అన్నారు.

## 'నేను కాఫీ కోసం చనిపోయాను'-నెతన్యాహు



:ఇరాన్ సైన్యం దాడుల్లో తాను మరణించినట్టు ప్రచారమవుతున్న వార్తలకు ఇజ్రాయేల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ చెక్ పెట్టారు. ఇరాన్ సైన్యం దాడుల్లో తాను మరణించినట్టు ప్రచారమవుతున్న వార్తలకు ఇజ్రాయేల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ చెక్ పెట్టారు. తాను బతికే ఉన్నానని.. ఇరాన్, పాకిస్థాన్ మీడియా అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆదివారం కాఫీ షాపు వెళ్లిన నెతన్యాహు.. కాఫీ తాగుతున్న వీడియో పంచుకున్నారు. అందులో ఆయన తన గురించి శత్రువులు ఏం అనుకుంటున్నారో చెప్పారు. తమ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయేల్ ప్రధానిని తుదముట్టిస్తామని ఇరాన్ ప్రతినబూనింది. ఈ క్రమంలోనే బెంజమిన్ నెతన్యాహూ లక్ష్యంగా ఇరాన్ సైన్యం జరిపిన దాడుల్లో.. ఆయన మరణించారని సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది.

## అమెరికాలోనూ 'ఎస్ఐఆర్'



వ్యతిరేకుల ఓట్ల తొలగింపునకు ట్రంప్ యోచన. సెనెట్‌లో నిలిచిన బిల్లు..ఓ వైపు ఇరాన్‌పై యుద్ధంఁ మరో వైపు ఈ ఏడాది నవంబరులో జరగాల్సిన మధ్యంతర ఎన్నికలు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇరాన్‌పై మొదలు పెట్టిన యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని పరిస్థితి. డబ్బు మంచినీళ్ల ప్రాయంగా ఖర్చువుతోంది. ఇంటా బయటా విమర్శలు సరేసరి. ఈ నేపథ్యంలోనే అమెరికా ఎన్నికల వ్యవస్థను తమ పార్టీకి అనుకూలంగా మార్చుకునేందుకు ట్రంప్ ఎత్తులు వేస్తున్నారు.

## ఇజ్రాయిల్‌పై విరుచుకుపడిన ఇరాన్



దూసుకొచ్చిన క్షిపణులు, డ్రోన్లు. ప్రాణభయంతో పరుగులు తీసిన జనం. గల్ఫ్ దేశాలలోని అమెరికా లక్ష్యాలపై కొనసాగుతున్న దాడులు. అసహనంతో జనావాసాలపై దాడి చేస్తున్న ఇజ్రాయిల్-అమెరికా.'సరదా' కోసం ఖర్గ్‌పై మరిన్ని దాడులు : ట్రంప్ తెంపరితనం. తక్షణమే యుద్ధం ఆపండి : పోప్ లియో ప్రకటన. టెహ్రాన్, టెల్ అవీవ్, వాషింగ్టన్ : మధ్యప్రాచ్యంలో యుద్ధం 16వ రోజుకు చేరుకుంది. దాడులు, ప్రతి దాడులతో ఆ ప్రాంతం అట్టుడికిపోతోంది. అమెరికా, ఇజ్రాయిల్ దళాలు ఇరాన్‌లోని సెంట్రల్ ఇస్ఫహాన్ రాష్ట్రంపై క్షిపణి దాడులు జరిపాయి.

## వీడనున్న గ్రహణం



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ ఏర్పాటు చేసిన 167వ జాతీయ రహదారి నిర్మాణంలో ఏర్పడిన పనులకు ఎట్టకేలకు గ్రహణం వీడనుంది. జడ్చర్ల పట్టణంలో తొలగించాల్సిన పాత బ్రిడ్జి. ప్రారంభం కానున్న నూతన బ్రిడ్జి నిర్మాణం పనులు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మునిసిపాలిటీలోని ఎల్ఐసీ కార్యాలయం నుంచి సాయినగర్‌కాలనీ వరకు సుమారు 1.5 కిలో మీటర్ల మేర రోడ్డు వెడల్పుతో పాటు అంబేడ్కర్, నెహ్రూ చౌరస్తాలు, పాత బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాల్సి ఉంది. మరో రెండు లేన్లతో పాత బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

## ద్రవ్యోల్బణ సెగలే ఫిచ్ రేటింగ్స్




న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్‌లో భారీగా పెరుగుతున్న చమురు ధరల ప్రభావంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27 ప్రథమార్థంలో భారత ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉందని ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిచ్ హెచ్చరించింది. చమురు ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం అంచనాల కంటే వేగంగా పెరిగే అవకాశం ఉందని విశ్లేషించింది. దీనివల్ల సామాన్యుల వాస్తవ ఆదాయం తగ్గి వినియోగ వ్యయంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఫిచ్ తన గ్లోబల్ ఎకనామిక్ అవుట్‌లుక్‌లో పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని 2026-27 వృద్ధి అంచనాలను 6.7 శాతానికి సవరించింది.

## పనస ధర పతనం

గిరిజన రైతులకు ప్రతి ఏటా ఆదాయం చేకూర్చే పంటల్లో ఒక్కటైన చెట్టు పనసకాయ ధర పూర్తిగా పతనమైంది.ఈ ప్రాంతంలో పండే చెట్టుపనసకు కోల్‌కతా, భువనేశ్వర్, పూరీ, కటక్, ముంబాయ్ వంటి ప్రాంతాల్లో విపరీతమైన డిమాండ్ ఉంది.20 నుంచి రూ.25వరకు అమ్ముడుపోయాయి.వ్యాపారులు పనసకాయలను వాహనాల్లో మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు.

పల్లె వెలుగు
సోమవారం 16/03/2026

## చిన్న టేకూరు ఎంపీపీ పాఠశాలలో 'అక్షరాంధ్ర' పరీక్షల తనిఖీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కల్లూరు మండలం చిన్న టేకూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా పరిషత్ సీఈఓ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అక్షరాంధ్ర' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షా విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈఓ విద్యార్థుల ప్రతిభను అడిగి తెలుసుకున్నారు. అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు, విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు 'అక్షరాంధ్ర' ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. బోధనలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. పాల్గొన్న అధికారులు: ఈ తనిఖీ కార్యక్రమంలో సీఈఓ గారితో పాటు కల్లూరు ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ , ఏపీఎం మరియు ఇతర మండల స్థాయి అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా వరల్డ్ విజన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ



మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం 'వరల్డ్ విజన్ ఇండియా' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై, సంస్థ గుర్తించిన విద్యార్థులకు స్వయంగా ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, 2019లో స్థాపించబడిన వరల్డ్ విజన్ ఇండియా సంస్థ సమాజంలో విద్య, ఆరోగ్యం మరియు బాలల భద్రత కోసం విశేష కృషి చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ ద్వారా 15 గ్రామాలలో మొత్తం 2040 మంది పేద విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు మరిన్ని ముందుకు వచ్చి పేద ప్రజలకు, విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ ఇండియా ఆఫీసర్ తిరుపతిరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు జేసి, రవికుమార్ లతో పాటు టిడిపి నాయకులు, అయ్యలూరు మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర్ రెడ్డి, మునగాల విశ్వనాథరెడ్డి, కామిని మల్లికార్జున, చంద్రశేఖర్ రెడ్డి మరియు సంస్థ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల తనిఖీలు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహిస్తున్న పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న మెప్మా పీడీ వెంకటదాస్, సీఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు కలిసి పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేశారు .ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ సూచించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాలలో మంచినీరు, పారిశుధ్య సదుపాయాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అక్షరాంధ్ర పరీక్షలో చదవడం, రాయడం, లెక్కలు అనే మూడు విభాగాల్లో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 150 మార్కులకు పరీక్ష జరుగుతుందని, ప్రతి విభాగంలో కనీసం 17 మార్కులు సాధించిన వారిని ఉత్తీర్ణులుగా పరిగణిస్తామని అధికారులు వివరించారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 29 మంది లబ్ధిదారులకు 33 లక్షల 57 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 29 మందికి వచ్చిన 33 లక్షల 57 వేల రూపాయలను చెక్కుల రూపంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కామిని మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా వ్యాప్తంగా 130 పరీక్షా కేంద్రాల ఏర్పాటు.**

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది..**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు..జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 130 పరీక్ష కేంద్రాలలో సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు నిర్వహించనున్న సందర్భంగా పరీక్షలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పోలీ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 130 పరీక్ష కేంద్రాలలో సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు , పరీక్షలకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది లేదా వ్యక్తులు గానీ ఉండరాదని తెలిపారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా, లేదా వారికి ఎవరైనా సహకరించినా, వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# నేటి నుండి పది పరీక్షలు ఎంఈఓ లు సుబ్బరామిరెడ్డి రాజేంద్రప్రసాద్





గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

గడివేముల: పదవ తరగతి విద్యార్థుల యొక్క వార్షిక పరీక్షలు ఈరోజు నుండి ప్రారంభం కానున్నాయని ఎంఈఓ లు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గడివేముల మండలంలో పదవ తరగతి పరీక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఏపీ మోడల్ పాఠశాల, ఈ రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల యందు 388 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్ నందు 205 మంది మరియు ఏపీ మోడల్ స్కూల్ పాఠశాల యందు 183 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 144 శిక్షణ అమల్లో ఉంటుందని మరియు పరీక్ష కేంద్రాలకు దగ్గరలో జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచరాదని వారు తెలిపారు, ఇప్పటికే విద్యార్థుల యొక్క హాల్ టికెట్లు విద్యార్థులకు అందజేసినట్లు ఇంకా ఎవరైనా విద్యార్థులు హాల్ టికెట్ తీసుకోకపోతే వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర) ద్వారా డైరెక్ట్ గా పొందవచ్చని వారు తెలిపారు, రెండు పరీక్ష సెంటర్లకు సంబంధించి చీఫ్ లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, మరియు ఇన్విజిలేటర్ల నియామకం పూర్తయినట్లు తెలిపారు. ఈ పరీక్షలు, పరీక్ష తేదీలలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 :45 వరకు జరుగుతున్నట్లు వారు తెలిపారు, పరీక్ష తేదీలు 16 : తెలుగు/ కాంపోజిట్ పేపర్ 1 18 : హిందీ 21 : ఇంగ్లీష్ 23 : గణితం 25 : ఫిజికల్ సైన్స్ 28 : బయోలాజికల్ సైన్స్ 30 : సోషల్ 31: కాంపోజిట్ పేపర్ 2/ ఒకేషనల్ (సంస్కృతం) 1 01: ఒకేషనల్ (సంస్కృతం) 2 పైన తెలిపిన విదంగా ప్రశాంతంగా నిర్వహించాలనితెలిపారు.

## పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గొల్లపల్లి రాజేందర్ గౌడ్



ములుగు జిల్లా బ్యూరో మార్చి 15( నంది పత్రిక)



ములుగు జిల్లా లో పలు వివాహాది కార్యక్రమాలకు హాజరుకావాలని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ మరియు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం ఇంచర్ల గ్రామానికి చెందిన ముసినపెల్లి మొండయ్య గౌడ్ కుమారుడు శివకుమార్ గౌడ్ వివాహ రిసెప్షన్ ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్‌లో నిర్వహించగా, ఆ కార్యక్రమానికి రాజేందర్ గౌడ్ హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పత్తిపల్లి గ్రామానికి చెందిన మాజీ మహిళా కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షురాలు పల్లె రజిత కుమారుడు సిద్ధార్థ వివాహ రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ, వివాహం జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టమని, నూతన దంపతులు ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచర్ల మరియు పత్తిపల్లి గ్రామాల సర్పంచులు ముసినపెల్లి కుమార్ గౌడ్, ధారావత్ సారయ్య, పత్తిపల్లి ఉప సర్పంచ్ భద్రయ్య, ఇంచర్ల పిఎసిఎస్ మాజీ చైర్మన్ వేముల సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోగిల రాంబాబు, బొమ్మకంటి రమేష్ వర్మ, మల్లయ్య, బిక్షపతి, బరిగలోని పల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత పోతిరెడ్డి ధీరజ్ రెడ్డి జ్ఞాపకార్థం రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు



-దివంగత పి.దీరజ్ రెడ్డి




**ఏప్రిల్ 2 నుండి యర్రగుంట్ల పల్లిలో క్రీడా సంబరం**

**విజేతలకు భారీ నగదు బహుమతులు ట్రోఫీలులిముఖ్య**

**అతిథులుగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి**

పల్లె వెలుగు -ప్యాపిలి

మండలంలోని యర్రగుంట్ల పల్లి గ్రామంలో దివంగత పోతిరెడ్డి ధీరజ్ రెడ్డి జ్ఞాపకార్థం రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ధీరజ్ రెడ్డి స్నేహితుల ఆధ్వర్యంలో జరగనున్న ఈ క్రీడా సంబరానికి యర్రగుంట్ల పల్లిలోని బర్డ్స్ పాఠశాల మైదానం వేదిక కానుంది. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటిన జట్లకు నిర్వాహకులు భారీ నగదు పురస్కారాలను ప్రకటించారు. ప్రథమ బహుమతి 65,116, ఆకర్షణీయమైన ట్రోఫీ. ద్వితీయ బహుమతి 35,116, ట్రోఫీ. తృతీయ బహుమతి 15,116 ట్రోఫీ. నాల్గవ బహుమతి:5,116 మరియు ట్రోఫీ.ఈ క్రీడల ప్రారంభ, ముగింపు ఉత్సవాలకు మాజీ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, యువ నాయకులు బుగ్గన అర్జున్ అమర్‌నాథ్ రెడ్డితో పాటు పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వేంకటేశ్వర రెడ్డి, రజనికాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఏప్రిల్ 2, 2026 గురువారంనమోదు గడువు ఏప్రిల్ 1, సాయంత్రం 5 గంటల వరకు, ప్రవేశ రుసుము 1000/రూ.బంతి ఖర్చు 100/రూ. అదనం, సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి మ్యాచ్ 8-10 ఓవర్ల పాటు ఉంటుంది. ధీరజ్ రెడ్డి పుట్టినరోజైన ఏప్రిల్ 30న విజేతలకు బహుమతుల ప్రదానం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆసక్తి గల జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం 9492345654, 9963656329, 9866504487 నంబర్లను సంప్రదించాలని నిర్వాహక కమిటీ సభ్యులు కోరారు.

# నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌లో జరుగుతున్న ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో ఈరోజు (ఆదివారం) సాయంత్రం జరగనున్న "జిల్లా స్థాయి ఇఫ్తార్ విందు" ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ టౌన్ హాల్‌లోని డైనింగ్ ఏరియా, ప్రార్థన స్థలం మరియు అతిథుల కోసం చేసిన సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ వేడుకకు వచ్చే ముస్లిం సోదరులకు, మత పెద్దలకు మరియు అతిథులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ "నంద్యాల జిల్లా ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుక సర్వమత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని . రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ రోజు సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభం కానున్న ఈ విందులో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా , ఇతర ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు . అలాగే జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజల శాంతి మరియు సౌభాగ్యం కోసం ఈ కార్యక్రమంలో ప్రత్యేక దువా (ప్రార్థన) నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు . ఈ ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ముస్లిం సోదరులకు మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియా ఖలీల్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, పిడి వెంకట దాసు , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వేళా పేదల కళ్ళలో ఆనందం చూడటమే ఆయన లక్ష్యం







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి,38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు. మంత్రి ఎన్ఎండి. ఫరూక్ సతీమణి ఎన్ ఎం డి.షహనాజ్ జ్ఞాపకార్థంతో పేద ముస్లిం వితంతు మహిళలకు చీరలు,నిత్యావసర సరుకులు (తోఫా) పంపిణీ కార్యక్రమం. పేద వితంతు ముస్లిం మహిళలకు చీరలు, నిత్యావసర సరుకులు (తోఫా)పంపిణీ చేసిన నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్. నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి వర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ సతీమణి జ్ఞాపకార్థంగా పేద వితంతు ముస్లిం మహిళలకు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్ చేతుల మీదగా చీరల పంపిణీ చేసిన 38వ వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎం డి.ఫిరోజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మరియు క్రిస్టమస్ పండగలకు చీరల పంపిణి మరియు నిత్యావసర సరుకులు (తోఫా) పంపిణీ చేస్తున్న బుగ్గరాముడు ని ఆయన అభినందించారు. అదేవిధంగా వార్డు నందు రోడ్లు, డ్రైనేజి, వీధి లైట్లు ఎటువంటి సమస్య ఉన్న త్వరితగతిన పూర్తిచేసి వార్డును మరింత అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళతాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ పండుగ వేళా పేదలకు చీరల పంపిణీ మరియు నిత్యవసర సరుకులు(తోఫా) పేదలకు పంచడం చాలా ఆనందంగా ఉంది అని ఆయన అన్నారు. అదేవిధంగా వార్డు నందు ఎవరు మరణించిన,ఎవరి వివాహం జరిగిన వారికి మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్.ఎం.డి.ఫిరోజ్, ఎన్.ఎం.డి.ఫయాజ్ అదేశాలతో వారికి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,అడ్వకేట్ నందము బాబు రావు,హిమామ్ హుస్సేన్,వడ్డే నాగేంద్ర,కల్కి రాఘవేంద్ర, కోటీశ్వరుడు, సౌభాగ్యవతి, ప్రసాద్ రెడ్డి,నాగేశ్వరరావు,శ్రీకాంత్ నాయుడు,పద్మ, సాయిరాం లాయర్,తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల లో రాయలసీమ ఐ.ఎం.ఎ. శాఖల నాయకులకు ప్రాంతీయ కార్యశాల ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల రాజు






**ఐ.ఎం.ఎ. సామాజిక బాధ్యత లో భాగంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలి: డాక్టర్ బాల రాజు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఐ.ఎం.ఎ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ నిర్వహణలో ఆదివారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో రాష్ట్ర ఐ.ఎం.ఎ. మూడవ జోన్ లోని రాయలసీమ,నెల్లూరు జిల్లాలలో ఉన్న పట్టణ,నగర శాఖల నాయకులకు ప్రాంతీయ కార్యశాల నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల రాజు మాట్లాడుతూ . సామాజిక బాధ్యత లో భాగంగా ఐ.ఎం.ఎ. శాఖలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఐఎంఏ శాఖల ద్వారా వైద్యులకు నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలలో భాగంగా వైద్య రంగంలో వస్తున్న ఆధునిక విధానాలు, మార్పులపై వైజ్ఞానిక సదస్సులు రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు. కార్యాశాలలో అధ్యక్ష కార్యదర్శుల బాధ్యతలపై ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల మద్దయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయి ప్రసాద్, ఐఎంఏ శాఖల పరిపాలన, నిర్వహణ విధానం, ఐఎంఏ వైద్యుల రాష్ట్ర సంక్షేమ పథకాలపై ఐఎంఏ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోలవరపు ఫణిధర్,ఐఎంఏ జాతీయ, రాష్ట్ర వైజ్ఞానిక విభాగాలపై, ప్రచురణ లపై ఐఎంఏ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్. శర్మ, ఐఎంఏ ఆవిర్భావ చరిత్ర, ఐఎంఏ కేంద్ర, రాష్ట్ర శాఖల నిర్మాణంపై, వివిధ అనుబంధ విభాగాల గురించి, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ ఏర్పాటు విధానాలపై ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నాయకత్వ లక్షణాలపై, నాయకులకు అవసరమైన భావ ప్రకటన,ఉపన్యాస నైపుణ్యాలపై ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, ప్రసంగించారు. ఐఎంఏ రాష్ట్ర నాయకులను, వక్తలను నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, కార్యశాల కన్వీనర్ డాక్టర్ విజయభాస్కర రెడ్డి శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు త్యాగరాజ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి, రాయలసీమ, నెల్లూరు జిల్లాల నుండి వివిధ ఐఎంఏ పట్టణ శాఖలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 16వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు లో నమోదు చేసుకోవచ్చు.**

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల.



ఈ నెల 16వ తేదీన (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ఎవవనిశీయ్ఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా సమర్పించవచ్చున్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# గుంటూరులో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్

పల్లె వెలుగు గుంటూరు.






గుంటూరు నగరంలోని గుజ్జనగుండ్ల నందు జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి రస్తుం బాబు ఆధ్వర్యంలో అల్-మదద్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు టీడీపీ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పరస్పర సహకారం, దాతృత్వం మరియు సేవా భావాన్ని పెంపొందించే నెల అని పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. అల్-మదద్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో అవసరమైన వారికి తోఫాలు అందించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యానికి అనుగుణంగా పేదలకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం లబ్ధిదారులకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ నాయకులు, సామాజిక సేవకులు, అల్-మదీనా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు సహకరించండి



సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ప్రజా ఉద్యమాల బలోపేతం కోసం సీపీఐ చేపట్టిన ఇంటింటికి విరాళాల సేకరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు కోరారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, సాదిక్ నగర్ తదితర ప్రాంతాలలో 'గడపగడపకు సీపీఐ' కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నంద్యాల పట్టణంలో నిర్వహిస్తున్న 'ప్రజానిధి' సేకరణ కార్యక్రమం ఆదివారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే లక్ష్యంతో నాయకులు పట్టణంలోని గడపగడపకూ, వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి నిధుల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు నిర్వహిస్తోందని, నిరుపేదల పక్షాన నిలిచే సీపీఐని ప్రజలు ఆదరించాలని కోరారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే వరకు సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇస్తామన్న హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, లేనిపక్షంలో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ వైఫల్యాలపై మరిన్ని ప్రజా పోరాటాలు నిర్వహించేందుకే ప్రజల నుండి విరాళాలు సేకరిస్తున్నామని, ఈ ప్రజానిధి సేకరణకు పట్టణ ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఈ నిధుల ద్వారా పార్టీ కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పి. మురళీధర్, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, సుశీలమ్మ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ మేవా ఆధ్వర్యంలో రంజాన్ ఈద్ కిట్లు పంపిణి







పల్లె వెలుగు నంద్యాల రూరల్.

పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, సమాజంలో ఉన్న ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలు కూడా రంజాన్ పండగ ను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ఆల్ మేవా నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో 2020 నుండి రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఈ రోజు15-03-2026 ఉదయం 10:00 గంటలకు నంద్యాల పట్టణంలోని రోటరీ పబ్లిక్ స్కూల్, హనీఫ్ నగర్ వద్ద నిర్వహించబడింది. ఆల్ మేవా ఏపీ నంద్యాల జిల్లా సభ్యులు క్లౌడ్ ఫండింగ్ ద్వారా ఉదార సహకారంతో మొత్తం 3 ,06,000 రూపాయలు సమకూరి,వీటితో 536 రంజాన్ తోఫా కిట్లు సిద్ధం చేయడం విశేషం. ఈ కిట్లను నిరుపేద అవసరార్థులకు ఆల్ మీవా సభ్యులు వారి గడపలకు తీసుకెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ మేవా నంద్యాల జిల్లా అధ్యక్షులు సయ్యద్ మొహమ్మద్ ఫారూఖ్ మాట్లాడుతూ, సమాజంలో ఉన్న బలహీన వర్గాల కుటుంబాలు కూడా రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో గత ఏడు సంవత్సరాలు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి దాత, సభ్యుడు, మిత్రుడు మరియు సహాయం చేయాలనే ఆసక్తి చూపిన ప్రతి ఒక్కరికి ఆల్ మేవా నంద్యాల జిల్లా తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రంజాన్ మాసం దానం, సహకారం మరియు మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సానుభూతి మరియు సేవా భావం మరింత పెరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు ఇమ్రాన్ పాష ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్ ముహమ్మద్ అబులైస్, నంద్యాల జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముహమ్మద్ ఫరూక్ , ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ గౌస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ జప్రుల్లా గారు, సయ్యద్ నబీ రసూల్, మహమ్మద్ రఫీ, మోమిన్ సైఫుల్ల, సయ్యద్ అమీరుద్దీన్, మాలిక్ బేగ్, స్టీఫెన్ ఎం ఎస్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఎండి, సలీం గాజుల మహమ్మద్ ఖాసిం ఎస్ఎండి అలి మూర్తుజ, డీఎస్ నూరుల్లా, అబ్దుల్ కలీం, సయ్యద్ షఫీఉల్లా , ఎస్ఎంఎండీ నవమన్ భాష, అలీ షేర్ భాష, సిరివెళ్ల అబిద్ అహ్మద్, దఫేదార్ హాజీవలి, షేక్ జాఫర్,రషీద్ అహ్మద్ ఖాన్, మహబూబ్ బాషా, దాదా పీర్, బుర్హానుదీన్ బాబా సయ్యద్ అబ్దుల్ మునీర్ , ప్రసన్నకుమార్, ఆల్మేవ లీగల్ అడ్వైజర్స్ ఎస్సై ఖలీల్ అహ్మద్, రమేష్ కుమార్, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి విజయరావు, ఎస్పీ ఆఫీస్ సుప్రిండెంట్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల శ్రీకరి హాస్పిటల్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



సీనియర్ ఫిజీషియన్ డాక్టర్, విజయ్ బాబు ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండగ పురస్కరించుకొని, (50) మంది ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. తక్కువ ఖర్చుతో వైద్యమే కాకుండా నిరుపేదలకు సహాయం చేయడంలో ఎల్లప్పుడూ సేవ చేయడంలో ముందు ఉంటాను అన్న డాక్టర్ విజయ్ బాబు నిరూపించుకున్నారు. ముందు ముందు ఇంకా ఎన్నో సేవ కార్యక్రమాలు డాక్టర్ విజయ్ బాబు (ఎండి) సీనియర్ ఫిజీషియన్ జనరల్ మెడిసిన్ చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకరి హాస్పిటల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ చాంద్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగాది బ్రహ్మోత్సవాలకు సుమారు 1800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు







ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు..
కమాండ్ కంట్రోల్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షించాలి.. భక్తులకు అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలి..
భక్తులు సంయమనం పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలి..జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.

పల్లె వెలుగు శ్రీశైలం.

నంద్యాల జిల్లాలో శ్రీశైల క్షేత్రం నందు సోమవారం నుండి ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా బందోబస్తు నిమిత్తం వచ్చిన సెక్టర్ అధికారులతో( సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి నుండి డీఎస్పీ స్థాయి వరకు) సమావేశం ఏర్పాటు చేసి బందోబస్తులో చేయవలసిన విధులపై నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ దిశా నిర్దేశం చేశారు.ఐఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని ఎనిమిది సెక్టార్లుగా విభజించడం జరిగిందని,ప్రతి సెక్టార్ కు ఒక ఉన్నతాధికారిని నియమించి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. శ్రీశైలం నందు ట్రాఫిక్ సమస్యను అధిగమించుటకు మొబైల్ వాహనాలను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం 24/7 శ్రీశైలం క్షేత్రం చుట్టూ తిరుగుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. శ్రీశైల క్షేత్రం నందు వాహనాలు, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి ట్రాఫిక్ పాయింట్లను ఏర్పాటు చేయడంతో పాటు సరిపడా సిబ్బందిని నియమించడం జరిగింది. వివిధ రాష్ట్రాల నుంచి శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులు వారి వాహనాలను ఇతరులకు ఇబ్బంది కలిగేలా రోడ్డుపైన పార్కింగ్ చెయ్యరాదు. పోలీసుల సూచనల మేరకు రింగురోడ్డు వెనకాల గల మరియు ఆర్టిసి బస్టాండ్ వెనక పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలి. కంట్రోల్ రూమ్ ద్వారా భక్తుల రద్దీని మరియు వాహనాల రద్దీని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ క్రమబద్ధీకరించేలా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనాలు చేసుకునేలా విధులు నిర్వహించాలని అధికారులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. క్యూలైన్ కంపార్ట్మెంట్లోని భక్తులు సంయమనం పాటిస్తూ పోలీసు వారి సూచనలను అనుసరించి సురక్షితంగా దైవదర్శనం చేసుకోవాలి.(ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు , ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ,బందోబస్తుకు వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ ఓంకారేశ్వర స్వామి కి పంచామృతాభిషేకం

దొర్నిపాడు మార్చి 15 పల్లెవెలుగు న్యూస్



దొర్నిపాడుమండలంలోని రామచంద్రాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవస్థానమునందు వెలసిన శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయం నందుసోమవారంశ్రీ విశ్వావసు నామసంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం బహుళ త్రయోదశి రోజున. శ్రీ ఓంకారేశ్వర స్వామి వారికీ ఉదయం 6:30కు పంచామృత అభిషేకం సాయంత్రం 6:30 కు మహా దేవుడి వాహనమై నటువంటినందేశ్వరుడికి ప్రదోషకాల వ్రతం పంచామృతాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయంత్రకాలంలో 7 గంటలకుమహాదేవుడి వాహనమైనటువంటి నందీశ్వరుడుకు,దేవదేవుడికి ఏకకాల హారతి పూజలు జరుగును,భక్తులందరూ స్వామివారిని దర్శించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాముఅన్నారు, అభిషేకంలో పాల్గొనటకు వచ్చు భక్తులు పంచామృతాలు తెచ్చుకోవాల్సినదిగా మనవి.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన పీడి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 15:



మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి బండి ఆత్మకూరు లోని పరీక్షా కేంద్రాలను ఆదివారం తనిఖీ చేశారు. ఉల్లాస్ కార్యక్రమం కింద నిరక్షరాశులను సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో పరీక్షలను నిర్వహించారు. బండి ఆత్మకూరు మండలంలో 2770 మందిని ప్రాథమికంగా నిరక్షరాస్యులను గుర్తించారు. మండలంలో 26 కేంద్రాలలో పరీక్షలను నిర్వహించారు. చదువురాని మహిళలకు యువకులకు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అక్షరాస్యులుగా మార్చి సర్టిఫికెట్లను జారీ చేస్తున్నట్లుగా పీడీ లీలావతి తెలిపారు. నిరక్షరాస్యులకు చదువు నేర్పించేందుకుగాను స్వచ్ఛందంగా వలంటీర్లను నియమించి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయడం జరిగిందని చెప్పారు. ఈ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి గ్రామ స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గుర్రప్పతోపాటు అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గాజులపల్లెలో వరిగడ్డి దగ్ధం

మహానంది, పల్లె వెలుగు



ప్రమాదవశాత్తు నిప్పంటుకొని వరిగడ్డి కట్టలు కాలిపోయాయి. ఆదివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన చెందిన రైతు జొన్నవరపు భాస్కర్ 300 వరిగడ్డి కట్టలకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. దీంతో స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. వారు ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. తనకున్న గ్రామ పరిధిలోని నంద్యాల -గిద్దలూరు జాతీయ రహదారి వద్ద తన పొలంలోని ఖాళీ స్థలంలో వరిగడ్డి కట్టలు ఉంచుకోగా, పక్కనే ఉన్న టీ స్టాల్ లో ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు టీ తాగడానికి వచ్చి సిగరెట్లు తాగి వేయడం వల్ల కాలిపోయిందన్నారు. దీంతో రూ. 60 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి









**జర్నలిస్టుల సామాజిక సేవ అభినందనీయం**

**నిరుపేదలకు కంటి అద్దాల పంపిణీ**

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు కె. గంగాధర్ రెడ్డి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రభుత్వ నిబంధనలు, సౌకర్యాలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఒక వరం లాంటివని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు కె. గంగాధర్ రెడ్డి మరియు ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ వాసుదేవయ్య పేర్కొన్నారు. ఆదివారం కల్లూరులోని ఆదిత్య పాఠశాల ఆవరణలో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నిరంతరం ప్రజల సేవలో.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో వార్తలు సేకరించడమే కాకుండా, ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ జర్నలిస్టులే స్వయంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అరుదైన విషయమని, వారి చొరవ అభినందనీయమని కొనియాడారు. ఇప్పటికే పలుమార్లు వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు చికిత్స అందించడం సంతోషదాయకమని తెలిపారు. భవిష్యత్తులో మారుమూల ప్రాంతాల్లో కూడా ఇలాంటి శిబిరాలను విస్తరిస్తామని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఘనంగా కంటి అద్దాల పంపిణీ గతంలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వారికి నేడు ఉచితంగా అద్దాలను పంపిణీ చేశారు. ఖజీఖీ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, కల్లూరు ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె. ఖాజా ఈ కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులు చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. పాల్గొన్న ప్రతినిధులు: ఈ కార్యక్రమంలో ఖజీఖీ జిల్లా కార్యదర్శి యు. రాజశేఖర్, జిల్లా నాయకులు దండు విద్యాసాగర్, వి. విజయ్ కుమార్, వై. వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున, నగర అధ్యక్షులు పి. నాగేంద్రుడు, నగర నాయకులు ఎన్.కె. మధు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం కల్పించాలి: ఏఈవో

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది క్షేత్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని దైవ దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఏఈవో వై.మధు తెలిపారు. ఏఈవో మాట్లాడుతూ.. ఉగాది పండుగ సందర్భంగా కన్నడ భక్తులు మహానంది క్షేత్రానికి వందల సంఖ్యలో రావడం జరుగుతుందన్నారు.రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగి తమ విధుల్లో తప్పనిసరిగా హాజరై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం కల్పించాలన్నారు. భక్తులకు నిరంతర దర్శనం ఏర్పాటు చేశామన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.

# నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర ఎఫ్ ఎల్ ఎన్ ఏ తుది పరీక్ష విజయవంతంగా నిర్వహణ



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర – ఎఫ్ ఎల్ ఎన్ ఏ "ప్రాథమిక చదువు మరియు సంఖ్యా నైపుణ్యాల అంచనా పరీక్ష" తుది పరీక్ష ఆదివారం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 1,00,686 మంది అభ్యసకులను లక్ష్యంగా నిర్ణయించగా, 1,01,081 మంది అభ్యసకులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 1,024 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షకు 1,00,993 మంది అభ్యసకులు హాజరుకాగా, 88 మంది గైర్హాజరైనట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల స్థాయి అధికారులు, విద్యాశాఖ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతమైన ఏర్పాట్లు చేయడంతో పరీక్ష ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష నిర్వహణలో సహకరించిన సంబంధిత శాఖల అధికారులకు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు.

# కన్నకూతురిపై తండ్రి 'కత్తి'కాటు: పరీక్ష రాయలేని స్థితిలో ఇంటర్ విద్యార్థిని





**ఆస్తి, పెళ్లి కోసం వేధింపులు.. అడ్డువచ్చిన మేనత్తపై దాడి**

**కుడిచేయి వేళ్లు తెగడంతో బాధితురాలి ఆవేదన**

**సహాయకుడితో పరీక్ష రాయించాలని అధికారులకు విన్నపం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కన్నప్రేమ కరువైంది.. కనికరం కనుమరుగైంది. తన స్వార్థం కోసం అడ్డువచ్చిన కూతురిని కత్తితో గాయపరిచాడో కిరాతక తండ్రి. ఈ దారుణ సంఘటన కర్నూలు నగరం పాత కల్లూరులో చోటుచేసుకుంది. ఆస్తి తగదాలు, వివాహం చేసుకోవాలన్న ఒత్తిడికి తలొగ్గలేదని కన్నకూతురిపై తండ్రి దాడి చేయడంతో ఆమె కుడిచేయి వేళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలి కథనం ప్రకారం: షేక్ సమీరా (16) అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. చిన్నప్పటి నుండి మేనత్త షేక్ నూర్జహాన్ వద్ద పెరుగుతూ విద్యనభ్యసిస్తోంది. అయితే, తండ్రి షేక్ షఫి అప్పుల ఊబిలో కూరుకుపోయి, సమీరాకు పెళ్లి చేసి ఆస్తిని కాజేయాలని గత మూడేళ్లుగా వేధిస్తున్నాడు. ఈ క్రమంలో గత గురువారం సాయంత్రం సమీరాను తనతో రమ్మని పిలవగా, ఆమె నిరాకరించింది. ఆగ్రహించిన తండ్రి 'నువ్వు రాకపోతే నిన్ను చంపి నీ శవాన్నైనా తీసుకెళ్తా' అని బెదిరిస్తూ, తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేశాడు. సమీరా చెయ్యి అడ్డుపెట్టడంతో కుడిచేయి రెండు వేళ్లు తెగి తీవ్ర రక్తస్రావమైంది. అడ్డువచ్చిన మేనత్త, నానమ్మలను కూడా నిందితుడు కొట్టి పరారయ్యాడు. నా పరీక్ష పరిస్థితి ఏంటి?: ఈ నెల 17వ తేదీన (మంగళవారం) సమీరాకు ఇంటర్మీడియట్ చివరి పరీక్ష ఉంది. కుడిచేయి వేళ్లకు తీవ్ర గాయాలు కావడంతో పెన్ను పట్టుకోలేని స్థితిలో ఆమె ఉంది. "నేను బాగా చదువుకొని ప్రయోజకురాలు కావాలనుకుంటున్నాను.. కానీ నా తండ్రి చేసిన పని వల్ల పరీక్ష రాయలేకపోతున్నాను" అని బాధితురాలు కన్నీటిపర్యంతమైంది. తనపై దయ ఉంచి, సహాయకుడి (ాఎతీఅఎవ) ద్వారా పరీక్ష రాసేందుకు అనుమతి ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆమె వేడుకుంటోంది. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు: తన ప్రాణానికి తన తండ్రి షఫి, తల్లి మరియు మౌలాలి వల్ల ముప్పు ఉందని సమీరా నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకొని తమను కాపాడాలని బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది.

# మాజీ డీజీపీ హెచ్.జే. దొర నివాసానికి బండి సంజయ్

**కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి**

**పోలీస్ సేవలను గుర్తుచేసుకున్న బండి సంజయ్**

**సాహసోపేత సేవలను కొనియాడిన కేంద్ర నాయకుడు**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్.జే. దొర నివాసానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పోలీసు విభాగంలో హెచ్.జే. దొర చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో తీవ్రవాదాన్ని ఎదుర్కొనే క్రమంలో ఆయన చూపిన ధైర్యం, నాయకత్వం పోలీసు శాఖలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. పోలీసు వ్యవస్థలో నిజాయితీతో పనిచేసిన అధికారిగా దొర పేరు నిలిచిపోయిందని చెప్పారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం మహానిర్వాహకుడిగా కూడా ఆయన దేశానికి కీలక సేవలు అందించారని గుర్తు చేశారు. అతని సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొంటూ దొర కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# బాలికల వసతి గృహాన్ని సందర్శించిన అధికారులు






**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలీ మండలంలో ఆదివారం స్థానిక అధికారులు పర్యటించి, విద్యా మరియు సంక్షేమ కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధానంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని మరియు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని అధికారులు సందర్శించి పలు సూచనలు చేశారు. అక్షర ఆంధ్ర పరీక్షా కేంద్రం సందర్శన మొదటగా, స్థానిక ఎంపీయూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన 'అక్షర ఆంధ్ర' పరీక్షా కేంద్రాన్ని డిప్యూటీ ఎంపీడీఓ ప్రభాకర్, ఎం.ఎస్.జి.ఓ శివకుమార్ గౌడ్ సందర్శించారు. వయోజన విద్యా పథకంలో భాగంగా అభ్యర్థులు రాస్తున్న పరీక్షా విధానాన్ని వారు పరిశీలించారు. అభ్యాసకులు ఉత్సాహంగా పరీక్షకు హాజరుకావడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. బాలికల వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ అనంతరం ప్యాపిలీ పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని డిప్యూటీ ఎంపీడీఓ ప్రభాకర్, ఎస్.జి.ఎస్.డబ్ల్యూ అధికారి శివకుమార్ గౌడ్ సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వసతి గృహంలోని సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినులతో ముచ్చటించారు. పదో తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం: వసతి గృహంలో ఉంటున్న పదో తరగతి విద్యార్థినుల కోసం అధికారులు ప్రత్యేక 'మోటివేషన్ క్లాస్' నిర్వహించారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా జయించాలి, క్రమశిక్షణతో లక్ష్యాలను ఎలా చేరుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. పదో తరగతి భవిష్యత్తుకు పునాది అని, పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. మెనూ మరియు నాణ్యత పరిశీలన: వసతి గృహంలోని వంటశాలను తనిఖీ చేసిన అధికారులు, విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని, వంటశాల పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డెన్‌కు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థినుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది పంచాంగం ఆవిష్కరణ



పల్లె వెలుగు

బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. హనుమకొండ చౌరస్తా : బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. క్యాంపు కార్యాలయంలో బ్రాహ్మణ సేవా సమితి వ్యవస్థాపకులు గంగు ఉపేంద్రశర్మ, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయినవోలు వెంకట సత్యమోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుదిమల్ల శ్రీనివాసాచార్యులు, లలిత గాయత్రి సేవా సహకార సంస్థ నాయకులు చకిలం సుధాకర్‌రావు పంచాంగ సిద్ధాంతకర్త వి.బాలకృష్ణశర్మ, దశమహావిద్య ఉపాసకులు పంచాంగకర్తతో కలిపి పంచాంగావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాంగకర్తలు ప్రజల శ్రేయస్సుకు మేలుకోరి మనోభీష్టాలను నెరవేర్చేవిధంగా ఉండాలని, విభిన్నాభిప్రాయాలు ఉండకూడదని సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమైన పండుగలు సమ్మక్క-సారలమ్మ జాతర, బతుకమ్మ పండుగ, దసరా ఉత్సవాలు ఇవే చాలా ప్రాముఖ్యమైన పండుగలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయినవోలు వెంకట సత్యమోహన్ మాట్లాడుతూ పంచాంగాలు గుణించే సిద్ధాంతులు ఒకచోట సమావేశమై కాలానుగుణంగా సిద్ధాంతపరంగా ముహూర్తాలు పండుగల విషయంలో ఏకాభిప్రాయంతో నిర్ణయం జరగడంలేదని అన్నారు. అందరూ సిద్ధాంతులే కాని అవగాహన లోపంతో ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఒక వేదిక ఏర్పాటు చేసుకొని రాష్ట్రస్థాయిలో ఉన్న సిద్ధాంతులు, పంచాంగకర్తలు గ్రామాల్లో ఉన్న పురోహితులను సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు, చాత్తాద శ్రీవైష్ణవులు, పద్మ పురోహితులు ఇతర వర్గాలు కూడా పంచాంగాలు ముద్రిస్తున్నారని, వారి పంచాంగాలను కూడా రాష్ట్ర సిద్ధాంతులు పరిగణలోకి తీసుకొని వారి అభిప్రాయాలను కూడా గౌరవించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. పండుగల విషయంలో కూడా గందరగోళాలు చెలరేగుతున్నాయని, హిందువుల పండుగల పట్ల అభిప్రాయభేదాలు ఉండకుండా పంచాంగాలు ముద్రించాలని సూచించారు.

## ఎల్పీజీ కొరత.. ప్రభుత్వ పాఠశాలలో అన్నం బదులు పానీపూరీలు





పల్లె వెలుగు

పశ్చిమ బెంగాల్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాలలో ఎల్పీజీ కొరత కారణంగా విద్యార్థులకు అన్నం బదులు పానీపూరీ (గోల్‌గప్పా)లు వడ్డించడం సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎల్పీజీ కొరత దేశమంతా ఉన్న సంగతి తెలిసిందే. ఎల్పీజీ సిలిండర్ల కొరత ప్రభావం ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనంపై కూడా పడింది. తాజాగా పశ్చిమ బెంగాల్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాలలో ఎల్పీజీ కొరత కారణంగా విద్యార్థులకు అన్నం బదులు పానీపూరీ (గోల్‌గప్పా)లు వడ్డించడం సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పశ్చిమ బెంగాల్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది.(కమర్షియల్ సిలిండర్లపై విద్యార్థులకు స్థానికంగా పాఠశాలల్లోనే వంట చేసి వడ్డిస్తుంటారు. అయితే, ఇటీవల ఇరాన్ సంక్షోభం కారణంగా దేశంలో ఎల్పీజీ కొరత తలెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగాల్‌లోని భద్రకాళి పాఠశాలలో కూడా ఎల్పీజీ కొరత కారణంగా రెగ్యులర్ మధ్యాహ్న భోజనం అందించడం వీలు కాలేదు. దీంతో విద్యార్థులకు పానీపూరీలు అందించారు. దీనికి ఎక్కువ గ్యాస్ అవసరం ఉండదనే సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి విడుదలైన వీడియోలో పిల్లలు వరుసగా నిలబడి తమ ప్లేట్లలో పానీపూరీలు తీసుకెళ్లారు. అక్కడి ఒక అసిస్టెంట్ టీచర్ దీన్ని వీడియో తీసి తన సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్‌గా మారింది. మిలియన్‌కు పైగా వ్యూస్ దక్కించుకుంది. దీనిపై ఆన్‌లైన్‌లో విస్తృత చర్చ జరుగుతోంది. పిల్లలకు ఆహారం ఇవ్వలేని సందర్భంలో గోల్‌గప్పాలు ఏర్పాటు చేసి మంచి పని చేశారని, పానీపూరీలు తింటుంటే పిల్లల మొహంలో ఆనందం కనిపిస్తుందని కొందరు అంటుంటే.. ఎన్ని పానీపూరీలు తిన్నా రెగ్యులర్ మీల్ తిన్నట్లుగా ఆకలి తీరదని, పోషకాలు అందవని కొందరు అంటున్నారు. ఏదేమైనా దేశంలో ఎల్పీజీ కొరత సాధారణ జీవనంపై ఎంతలా ప్రభావితం చేస్తుందో ఈ ఘటన నిరూపిస్తోంది.

# బైక్ దొంగల 'రూటు' మార్చారు.. ఖాకీలు 'షూటు' చేశారు

**కర్నూలులో బైక్ చోరీల ముఠా గుట్టురట్టు: ఇద్దరు అరెస్ట్**

**7 వాహనాలు స్వాధీనం.. విలువు రూ. 7 లక్షలు**

**సీసీ టీవీ కెమెరాల్లో దొంగల 'దృశ్యకావ్యం'.. వెంటాడి పట్టుకున్న 4వ పట్టణ పోలీసులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలో వరుస ద్విచక్ర వాహన చోరీలతో టూ వీలర్ వాహనదారులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న 'చోర్' గ్యాంగ్ ఆట కట్టించారు కర్నూలు నాలుగో పట్టణ పోలీసులు. ఇంటి ముందు పెట్టినా, మార్కెట్ యార్డ్ దగ్గర ఆపినా.. నిమిషాల్లో మాయం చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ. 7 లక్షల విలువైన 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఌవరుస దొంగతనాలతో కలకలం గత కొన్ని రోజులుగా నగరంలోని పలు ప్రాంతాల్లో వాహనాలు మాయమవుతుండటంతో పోలీసులు నిఘా పెంచారు. వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన కార్తీక్ మార్కెట్ యార్డ్ వద్ద తన సుజుకి యాక్సెస్ (39 జ 9530) పోగొట్టుకోగా, వెంకటరమణ కాలనీకి చెందిన మరో యువకుడు కార్తీక్.. తాను పనిచేసే 'ట్రెండ్స్ మచా' వద్ద పార్క్ చేసిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 5879) ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ వరుస కేసులను సవాల్‌గా తీసుకున్న పోలీసులు ప్రత్యేక టీమ్ రంగంలోకి దింపారు. సి.ఐ టీమ్ 'ఆపరేషన్ రికవరీ' పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో సి.ఐ విక్రమ సింహ నేతృత్వంలో ఎస్.ఐలు చంద్రశేఖర్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు మురళీధర్, సుబ్బారాయుడు, గోవిందులు రంగంలోకి దిగారు. బాధితులు ఇచ్చిన ఆధారాలతో చోరీ జరిగిన ప్రాంతాల్లోని వందలాది సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న బాపూజీ నగర్‌కు చెందిన మల్లెపోగు చెన్నయ్య మరియు అతని బంధువైన ఓ మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, అసలు విషయం బయటపడింది. ఇంటి వద్దే 'మినీ షోరూం'! నిందితులు దొంగిలించిన బైకులను ఎవరికీ



అనుమానం రాకుండా తమ ఇంటి ఆవరణలోనే దాచి ఉంచారు. పోలీసులు జరిపిన మెరుపు దాడిలో..3 సుజుకి యాక్సెస్ (నెంబర్లు:39 9530, 40 7451,39 6814) 3 హోండా యాక్టివా (నెంబర్లు: 21 4534,39 7661, 39 = 5470) 1 రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ (నెంబర్: 40 5879) మొత్తం 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల హెచ్చరిక: "బైక్ పార్కింగ్ చేసేటప్పుడు హ్యాండిల్ లాక్‌తో పాటు అదనపు భద్రతా లాకులు వేసుకోవాలని, సీసీ కెమెరాల నీడలో వాహనాలు ఉంచాలని సి.ఐ విక్రమ సింహ సూచించారు."

# డోన్‌లో ఘనంగా 'కోట్ల' ఇఫ్తార్ విందు

పల్లె వెలుగు -డోన్

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. కులమతాలకు అతీతంగా, సోదరభావాన్ని చాటుతూ జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కోట్ల కుటుంబం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు సాయంత్రం సూర్యాస్తమయం కాగానే, ముస్లిం సోదరులతో కలిసి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఒకే పంక్తిలో కూర్చుని ఉపవాస దీక్షలను విరమించారు.ఈ సందర్భంగా మత పెద్దలు ప్రార్థన నిర్వహించి,దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అల్లాహ్‌ను వేడుకున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రేమ పూర్వక విందు ఈ సందర్భంగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. "రంజాన్ పండుగ క్రమశిక్షణకు, త్యాగానికి, దానగుణానికి ప్రతీక.



ముస్లిం సోదరులతో కలిసి ఇలా ఇఫ్తార్ విందులో పాల్గొనడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. డోన్ నియోజకవర్గంలో గంగా-జమునా తెహజీబ్ (మత సామరస్యం) వెల్లివిరుస్తుందని, అందరం కలిసి మెలిసి ఉండటమే మన బలం" అని పేర్కొన్నారు. సాయి ఫంక్షన్ హాల్‌లో వచ్చిన అతిథులందరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా కోట్ల అనుచరులు, వాలంటీర్లు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ముస్లిం సోదరుల కోసం పండ్లు, ఖర్జూరాలు మరియు ప్రత్యేక భోజన వసతి కల్పించారు. ఈ



కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు, కమిషనర్ ప్రసాద్ గౌడ్, సీఐ ఇంతియాజ్ భాష, అన్వర్ భాష, ఫణి రాజ్, రాఘవేంద్ర గౌడ్, శేషఫణి గౌడ్,రఫీ,జావీద్,ఖధిర్, స్థానిక నేతలు, వివిధ మసీదుల ఇమామ్‌లు, మౌజమ్‌లు మరియు కోట్ల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోట్ల కుటుంబం ప్రతి ఏటా ఇలా ముస్లిం సోదరుల పట్ల చూపే ప్రేమాభిమానాలకు, ఈ గొప్ప ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు ముస్లిం పెద్దలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# బహుజన రాజ్యాధికార శిల్పి కాన్షీరామ్.. ఆయన బాటలో పయనిద్దాం





**ఆదోనిలో ఘనంగా కాన్షీరామ్ 92వ జయంతి వేడుకలు**

**పాల్గొన్న బీఎస్పీ రాష్ట్ర, జోనల్ ముఖ్య నేతలు**

**రాజ్యాధికారమే సామాజిక మార్పుకు 'మాస్టర్ కీ': నేతల పిలుపు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి వేడుకలు ఆదివారం ఆదోని పట్టణంలోని ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీఎస్పీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహనీయులకు ఘన నివాళి కార్యక్రమం ప్రారంభంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరామ్ చిత్రపటాలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మల్లేకల్, చింతనూరు నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజన రాజ్యాధికారం కోసం కాన్షీరామ్ చేసిన కృషిని స్మరించుకుంటూ సభను ప్రారంభించారు. రాజకీయ ఉద్యమ శిల్పి కాన్షీరామ్ ఈ సందర్భంగా పార్టీ నేత గాడి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాధికారానికి ఆమడ దూరంలో ఉన్న అనేక కులాలను ఏకం చేసి, 'బహుజన' శక్తిగా మలిచిన గొప్ప రాజకీయ శిల్పి కాన్షీరామ్ అని కొనియాడారు. ఓటుకు నోటు, మద్యం ఇచ్చి ఓటర్లను బానిసలుగా మార్చుకున్న పార్టీల గుండెలపై.. ఏనుగు అంబారీ ద్వారా బహుజనులను ఊరేగించి అధికార సింహాసనంపై కూర్చోబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని ఉద్ఘాటించారు. యువతకు పిలుపు: రాజ్యాధికారమే లక్ష్యం సామాజిక మార్పు రావాలంటే రాజకీయ అధికారం ఒక్కటే 'మాస్టర్ కీ' అని నమ్మి, తన జీవితాన్ని దళితులు, ఆదివాసీలు, బీసీలు మరియు మైనార్టీల కోసం అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కాన్షీరామ్ అని నేతలు పేర్కొన్నారు. నేటి బహుజన యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని, హక్కుల కోసం, రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. హాజరైన ప్రముఖులు ఈ వేడుకల్లో రాయలసీమ జోనల్ ఇన్చార్జిలు, రాష్ట్ర కార్యదర్శులతో పాటు కర్నూలు, కడప, అనంతపురం, నంద్యాల, సత్యసాయి జిల్లాల అధ్యక్షులు, ఇన్చార్జిలు మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫంక్షన్ హాల్ అంతా నీలి జెండాలతో, కార్యకర్తల నినాదాలతో హోరెత్తింది.

# అక్షరాస్యతే ఉల్లాస్ అక్షరాంధ్ర లక్ష్యం









**ఉల్లాస్ అక్షరాంధ్ర పరీక్షకు 5400 మంది హాజరు**

**పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర,వయోజనుల విద్యా,అక్షరాస్యత అధికారి ఆఫీజ్, జిల్లా అధికారి నెమలయ్య మండల అధికారులు ఎంపీడీవో వై, పుల్లయ్య ఏపీఎం రాఘవేంద్ర ఎంఈఓ రఘునాథ్,**

**నందవరం పల్లె వెలుగు మార్చి 15,**

నిరీక్షరాస్యులైన వయోజనులందరని అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ అక్షరాంధ్ర ఉద్దేశమని పేర్కొన్నారు. ఉల్లాస్ అక్షరాంధ్ర వయోజనుల విద్యా అక్షరాస్యత అధికారులు నందవరం ఎంపిడిఓ పుల్లయ్య, విద్యాధికారి రఘునాథ్, పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. కర్నూలు జీల్లా నందవరం మండల పరిధిలో ముగతి గ్రామంలో జరిగిన ఉల్లాస్ - అక్షర ఆంధ్ర పరీక్షా కేంద్రాలను సెర్ప్ డిఆర్డిఏ వెలుగు,ఏపీయం రాఘవేంద్ర, ఆంధ్రప్రదేశ్ స్టేట్ అబ్జర్వేషన్ వయోజనుల విద్యాక్షరాశిత అధికారి ఆఫీజ్, జిల్లా అధికారి నెమలయ్య,ఎంపీడీవో సందీప్, విద్య అధికారి రఘునాథ్, సీసీ చిన్నమ్మ,ఆదివారం ఆకస్మికంగా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. వయోజన అక్షరాస్యతలో భాగంగా కర్నూలు జిల్లా నందవరం మండల పరిధిలో, వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలలో పొదుపు మహిళలు, ఎన్ఆర్ఈజీఎస్ కూలీలు వయోజనులు 5400 మంది పరీక్షలు రాస్తున్నట్లు మండల అధికారి ఏపీఎం రాఘవేంద్ర తెలిపారు.రాస్తున్న పరీక్షలను పరిశీలించి, మౌలిక సదుపాయాలు, హాజరు వివరాలను సమీక్షించారు. నందవరం డిఆర్డిఏ వెలుగు ఎపిఎం రాఘవేంద్ర మాట్లాడుతూ, 100% అక్షరాస్యత లక్ష్యం 2047 నాటికి రాష్ట్రంలో వంద శాతం అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా, నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమం కింద విద్య అందిస్తున్నారు.పర్యవేక్షణ లో భాగంగా డిఆర్డిఏ వెలుగు అధికారులు ఎంపీడీవో పుల్లయ్య డిప్యూటీ ఎంపీడీవో సందీప్, విద్యశాఖ అధికారులు,వివిధ శాఖలకు సంబంధించిన నోడల్ అధికారులు, డిఆర్డిఏ సెర్ప్ వెలుగు వివోఏలు సహకారంతో పరీక్షలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల ఏపీఎం రాఘవేంద్ర, డిఆర్డిఏ వెలుగు స్టేట్ అబ్జర్వేషన్ అధికారి ఆఫిజ్, జిల్లా అధికారి నేమ్మిలయ్య,సీసీ చిన్నమ్మ,నందవరం డిప్యూటీ ఎంపీడీవో సందీప్, మండల విద్య అధికారి జి రఘునాథ్, ముగతి గ్రామ వివోఏలు, దస్తగిరి,మంగమ్మ, వెంకటరామిరెడ్డి, మార్తమ్మ, అంగన్వాడి టీచర్ ఎమేలమ్మ, కుముదిని దేవి, హరిత,సౌభాగ్యమ్మ, వాలంటర్స్, రాజేశ్వరి నాగవేణి, అనిత, తులసి,భారతి,ప్రేమిల, సునీత,సువర్ణ, సరోజ, సోమేశ్వరమ్మ, స్వయం సహాయక సంఘం సభ్యులు హాజరయ్యారు.

# రాష్ట్ర రైతులను ముంచుతున్న ఇరాన్ యుద్ధం

**పల్లె వెలుగు మార్చి 15,**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం మన రాష్ట్ర రైతులను తీవ్రంగా దెబ్బ తీస్తున్నది. హార్మోజ్ జలసంధి మూసివేయడం, రవాణా విమానాలు రద్దు కావడంతో మన రాష్ట్రం నుండి ఇరాన్, గల్ఫ్ దేశాలకు ఎగుమతులు ఆగిపోయాయి. అరటి, మామిడి, కొబ్బరి, రొయ్యలు, కోడిగుడ్ల ఉత్పత్తిదారులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. దేశంలో మన రాష్ట్రం నుండి ఎక్కువగా పండ్లు, ఇతర ఉత్పత్తులు ఇరాన్‌కు ఎగుమతి అవుతున్నాయి. మన రాష్ట్ర ఉద్యాన పంటల ఉత్పత్తులకు ఇరాన్, కువైట్, ఒమన్, సౌదీ అరేబియా, ఇరాక్ దేశాలు పెద్ద మార్కెట్‌గా వున్నాయి. అందునా రంజాన్ మాసంలో మంచి డిమాండ్ వుంటుంది. సరిగ్గా ఈ సమయంలోనే ఫిబ్రవరి 28న అకస్మాత్తుగా అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై దాడి చేశాయి. ఈ దాడులు ప్రారంభమై రెండు వారాలు పూర్తయింది. ఇరాన్ అధినేతను హత్యగావించడం ద్వారా ఆ దేశాన్ని తమ అదుపులోకి తీసుకోవచ్చని ట్రంప్, నెతన్యాహు భావించారు. అందుకు భిన్నంగా ఇరాన్ ఊహించని ప్రతిఘటనతో అమెరికా, ఇజ్రాయిల్‌కు చుక్కలు చూపిస్తున్నది. ఈ యుద్ధం ఇప్పట్లో ముగిసే పరిస్థితి కనిపించడంలేదు. చేతికి వచ్చిన పంటల ఎగుమతులు నిలిచిపోవడంతో గిట్టుబాటు ధరలు లేక రైతులు విలవిలలాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టడం లేదు. అనేక దశాబ్దాలుగా మన దేశం అనుసరించిన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కేంద్ర బిజెపి పాలకులు అమెరికా అనుకూల విధానంగా మార్చడంతో పొరుగు దేశాలతో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రపంచంలో ఒంటరైపోవడం దేశ పాలకుల స్వయంకృతాపరాధం. ఇరాన్ యుద్ధం పట్ల స్పష్టమైన విధానం తీసుకోలేని నిస్సహాయస్థితిలో కేంద్ర ప్రభుత్వం వున్నది. 'వదలమంటే పాముకు కోపం-మింగమంటే కప్పకు కోపం' అన్నట్లుగా మన దేశీయ విధానం అటు ఇటూ కాకుండా పోయింది. గల్ఫ్ దేశాలకు మన రాష్ట్రం నుండి ఎగుమతి అవుతున్న వ్యవసాయ ఉత్పత్తులు ఆగిపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో సాగవుతున్న అరటి, మామిడి, చీనీ ఉత్పత్తుల ఎగుమతులు ఆగిపోయాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 21 మండలాల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతున్నాయి. దాదాపు 89,000 మంది రైతులు ఈ పంటపై ఆధారపడి వున్నారు. ఇక్కడ పండే తోతాపురి, బేనీషా, ఆల్ఫోన్సో రకాలు గల్ఫ్ మార్కెట్‌కు ఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. మామిడి తొలి పంట చేతికి రావాలంటే కనీసం నాలుగు సంవత్సరాలు సాగు చేయాల్సిందే. తెగుళ్ళతో పాటు, అకాల గాలివానలు ఎప్పుడైనా ఈ రైతులను దెబ్బ తీయవచ్చు. ఇన్ని కష్టాల మధ్య సాగు చేసిన మామిడి రైతులను ఇరాన్ యుద్ధం ఊహించని



రీతిలో దెబ్బతీసింది. సగటున ప్రతి సంవత్సరం 5.5 నుండి 6.5 లక్షల టన్నుల మామిడి, మామిడి పల్ప్ ఇరాన్, సౌదీ అరేబియా, కువైట్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. యుద్ధం వల్ల ఎగుమతులు లేవని గత నెలలో వున్న ధరలో సగం ధరకు కూడా కొనేవారు లేక రైతులు అల్లాడిపోతున్నారు. క్రిష్ణా జిల్లాలో నూజివీడు మామిడికి కూడా గల్ఫ్ దేశాల్లో మంచి డిమాండ్ వుంది. ఎక్కువ భాగం మార్చి-ఏప్రిల్ నెలల్లో ఎగుమతులకు సిద్ధంగా వున్న పంటను ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో రైతులు వున్నారు. అనంతపురం, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సుమారు లక్ష హెక్టార్లలో అరటి సాగవుతుంది. ఈ అరటికి అరబ్ దేశాల్లో మంచి డిమాండ్ వుంటుంది. ఒకటిన్నర లక్షల మెట్రిక్ టన్నుల అరటి ఎగుమతి అవుతుంది. మార్చి-ఏప్రిల్ నెలల్లో కువైట్, ఇరాన్, ఇరాక్, యునైటెడ్ అరబ్ దేశాలకు ఎగుమతి అవుతుంది. టన్ను రూ.14,000 నుండి రూ.25,000 వరకు వున్న ధర ప్రస్తుత యుద్ధ పరిస్థితుల వల్ల ఆరు నుండి ఎనిమిది వేలకు పడిపోయింది. ఒక ఎకర సాగుకు సుమారు రూ.80 వేల నుండి లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుంది. గల్ఫ్ దేశాలకు బయలుదేరిన 3 పడవలు మార్గ మధ్యం నుండి వెనక్కి పంపడంతో వ్యాపారులు ముందుకు రావడంలేదు. ధర పడిపోవడంతో అరటి రైతులకు ప్రతిరోజు సగటున రెండున్నర కోట్ల నష్టం జరుగుతున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. రంజాన్ మాసంలో ఎక్కువ డిమాండ్ వున్న చీనీ ఎగుమతులు పూర్తిగా ఆగిపోయాయి. ఈ పంటల ఎగుమతులు నిలిచిపోవడంతో వ్యాపారులు రైతుల వైపు చూడడంలేదు. లక్షల పెట్టుబడి పెట్టి సాగుచేసిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఆందోళనలో వున్నారు. గత కరోనా సమయంలో వచ్చిన దుర్భర పరిస్థితి నుండి కోలుకుంటున్న ఉద్యాన పంటల రైతులను ఇరాన్ యుద్ధం మరోసారి పెద్ద దెబ్బ తీసింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన ప్రభుత్వాలు మాటలతో కాలక్షేపం చేస్తున్నాయి. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఎక్కువగా ఉత్పత్తి అవుతున్న కోడిగుడ్లలో ప్రతి రోజు సుమారు 70 లక్షల గుడ్లు గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతాయి. యుద్ధ ప్రభావంతో ఎగుమతులు ఆగిపోయాయి. గుడ్డు ధర నాలుగు రూపాయలకు పడిపోయింది. కిలో చికెన్ కొంటే మూడు, నాలుగు కోడిగుడ్లు ఫ్రీ అని తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో చికెన్ షాపుల ముందు బోర్డులు పెడుతున్నారు. మరికొన్ని వారాలు యుద్ధం కొనసాగితే ఉచితంగా ఇవ్వాల్సి వస్తుందని పౌల్ట్రీ ఉత్పత్తిదారులు చెబుతున్నారు. కొబ్బరి తోటల రైతుల పరిస్థితి కూడా దయనీయంగా వుంది. నెల క్రితం వెయ్యి కొబ్బరికాయలు రూ. 18,000 నుండి రూ.20,000 వుండగా, ఈ నెలలో రూ.13,000కు దిగజారింది. ఇరాన్, కువైట్, ఒమన్, సౌదీకి ఎగుమతి కావలసిన కొబ్బరికాయల పడవలు ప్రస్తుతం ముంబై, చెన్నై, తూత్తుకుడి ఓడరేవుల్లో నిలిచిపోయాయి. ఎర్రసముద్రం మీదుగా వెళ్ళాల్సిన పడవలు శ్రీలంక చుట్టూ వెళ్లాల్సి రావడంతో రవాణా ఖర్చులు ఐదు రెట్లు పెరుగుతున్నాయి. ఇంత ఖర్చు భరించడానికి వ్యాపారులు సిద్ధంగా లేకపోవడంతో కొనడానికి ముందుకు రావడంలేదు. రొయ్యల ఉత్పత్తుల మీద యుద్ధ ప్రభావం పడింది. మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న రొయ్యల్లో నాలుగు నుండి ఆరు శాతం రొయ్యలు గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతాయి. ఈ మార్కెట్ పూర్తిగా ఆగిపోవడంతో రొయ్యలకు డిమాండ్ తగ్గి ధర పడిపోయింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు అవుతుంది. 30 కౌంట్ రొయ్యల ధర రూ.500 నుండి 450కి, 40 కౌంట్ ధర రూ.410 నుండి 360 కి పడిపోయింది. బాసుమతి బియ్యంతో పాటు బియ్యం కూడా ఇరాన్, ఇతర సౌదీ దేశాలకు ఎగుమతులు అవుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలోని ఉప్పాడ జమ్దాని చీరలకు ఇరాన్‌లో మంచి డిమాండ్ వుంటుంది. పశ్చిమాసియా దేశాల ప్రజల ఆహార అలవాట్లు, సాంప్రదాయాలు మన రాష్ట్ర ఉత్పత్తులకు డిమాండ్‌ను పెంచాయి. యుద్ధం వల్ల దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో వుంటే మత దృష్టి నుండి అమెరికా, ఇజ్రాయిల్ దుర్మార్గాలను కేంద్ర ప్రభుత్వ మద్దతుదారులు మొదట్లో పెద్ద ఎత్తున సోషల్ మీడియా ద్వారా బలపరిచారు. గ్యాస్ ధరలు పెరగడంతో పాటు కొరత, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు నిలిచిపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను గమనించి ప్రస్తుతం మౌనంగా వుంటున్నారు. మిత్ర దేశాలుగా వున్న ఇరాన్, దాని చుట్టూ వున్న అరబ్ దేశాలు తగలబడిపోవడానికి కారణమైన అమెరికా, ఇజ్రాయిల్ దుర్మార్గాలను కేంద్ర ప్రభుత్వం ఖండించడంలేదు. దేశంలోని పెద్ద కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం అమెరికా ధృతరాష్ట్ర కౌగిలిలోకి దేశ ప్రజలను నెడుతున్నది. యుద్ధం వల్ల రాష్ట్ర రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటేడపాలక, ప్రతిపక్షాలు మోడీకి భయపడి యుద్ధానికి కారణమైన అమెరికా, ఇజ్రాయిల్‌ల గురించి ఒక్క మాట మాట్లాడడంలేదు. నాటి సామ్రాజ్యవాద వ్యతిరేక వారసత్వానికి భిన్నంగా అమెరికాకు లొంగిపోతున్న కేంద్ర, రాష్ట్ర పాలకులను నిలదీయాలి. యుద్ధం వల్ల నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని ఉద్యమించాలి.

## నాట్యాంజలి.. జార్జియాలో 168 మంది విద్యార్థుల అద్భుత నృత్య కూచిపూడి ప్రదర్శన



**పల్లె వెలుగు మార్చి 15,**

జార్జియాలోని నటరాజ నాట్యాంజలి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వార్షిక నృత్యోత్సవం "నాట్యాంజలి 2026" ఘనంగా నిర్వహించారు. "ఞుఅఎివ టశీతీ ఞ ఞుబంవ" థీమ్‌తో అల్ఫారెట్టాలోని డెన్మార్క్ హై స్కూల్‌లో ఈ కార్యక్రమానికి 700 మందికిపైగా హాజరయ్యారు. మూడు సేవా సంస్థలకు నిధులు సమీకరించేందుకు తమ మద్దతు తెలియజేశారు. జార్జియాలోని నటరాజ నాట్యాంజలి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వార్షిక నృత్యోత్సవం "నాట్యాంజలి 2026" ఘనంగా నిర్వహించారు. "ఞుఅఎివ టశీతీ ఞ ఞుబంవ" థీమ్‌తో అల్ఫారెట్టాలోని డెన్మార్క్ హై స్కూల్‌లో ఈ కార్యక్రమానికి 700 మందికిపైగా హాజరయ్యారు. మూడు సేవా సంస్థలకు నిధులు సమీకరించేందుకు తమ మద్దతు తెలియజేశారు. ఈ నృత్యోత్సవంలో 168 మంది విద్యార్థులు పాల్గొని 28 రంగు రంగుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు అందించారు. నాలుగు సంవత్సరాల చిన్నారుల నుంచి 45 సంవత్సరాల వయస్సు గల కళాకారుల వరకు పాల్గొనడం ద్వారా భారతీయ శాస్త్రీయ నృత్యకళను అన్ని తరాల మధ్య విస్తరింపజేయాలనే అకాడమీ లక్ష్యం ప్రతిఫలించింది. ఈ కార్యక్రమం ద్వారా సమీకరించిన నిధులను శాంతినికేతన్ రిహాబిలిటేషన్ సెంటర్ ఫర్ ది డిసేబుల్డ్ చిల్డ్రెన్, ది ప్లేస్, శంకర నేత్రాలయ యూఎస్ఏ సేవా సంస్థలకు అందజేయనున్నారు. అకాడమీ నృత్య గురువు నీలిమ గడ్డమనుగు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శంకర నేత్రాలయ ప్రతినిధులు బాల ఇందుర్తి, మాధవి ఇందుర్తి; ఇండియన్ ఫ్రెండ్స్ ఆఫ్ అట్లాంటా అధ్యక్షులు గిరిధర్ కోటగిరి, గేట్స్ గ్లోబల్ అసోసియేషన్ ఫర్ తెలుగు ఆంత్రప్రెన్యూర్స్ చైర్మన్ జ్యోత్స్న పాలకుర్తి, గేట్స్ అధ్యక్షులు రమణ గంద్ర, తెలుగు అసోసియేషన్ఆఫ్ మెట్రో అట్లాంటా అధ్యక్షురాలు సునీత పొట్నూరు, ఒస్మోస్ యుటిలిటీస్ సర్వీసెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాసన్, శ్రీరాం రొయ్యాల, క్రిస్టీ ఫెరెన్సీ, జనార్దన్ పన్నెల పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన స్పాన్సర్లకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారిలో హెచ్‌సీ రోబోటిక్స్ వెంకట్ చుండి, కోడ్‌హీరో అకాడమీకి చెందిన వెంకట్ ప్రణీతా కాకుల, రెడ్డి సీపీఏ, స్వాష్ బీఐ కిరణ్ రెడ్డి పాశం, రాపిడ్ ఐటీ గౌతమ్ గోలి, ట్రూవ్ ఫైనాన్షియల్ ప్రొఫెషనల్స్ పరిమల, శ్రవణ్ మరిపెల్లి, కళ ది ఆర్ట్స్ కాత్యాయని పినిక, రాగం తాళం పల్లవి మ్యూజిక్ అకాడమనీ శ్రీవల్లి శ్రీధర్, ఫ్యామిలీ ఫస్ట్ ప్రైమరీ క్లినిక్ డాక్టర్ సుధాకర్ జొన్నలగడ్డ, శేఖర్స్ రియాల్టీ, వెంకట్ దుగ్గిరెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ సేవలందించిన 3 ఫొటో&వీడియో సంస్థకు ముఖ్యంగా రఘు వలుసానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : డీపీవో



**పల్లె వెలుగు**

తాండూర్ : పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డీ వెంకటేశ్వర్ రావు(అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఆదివారం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. బోయపల్లి గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో డీపీవో మాట్లాడారు. వాతావరణ పరిస్థితులతో సంబంధం లేకుండా పరిశుభ్రత కోసం నిరంతరం కష్టపడి పనిచేసే కార్మికులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలోని అన్ని మురికి నీటి కాలువలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, డ్రై వేస్ట్ ఎక్కడా కనిపించకుండా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పీపీఈ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జి అనిల్ కుమార్, సర్పంచ్ సుందిల్ల శంకరమ్మ, ఉప సర్పంచ్ నల్లల మహేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన మహానంది క్షేత్రం



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులే కాక,కన్నడ, మహారాష్ట్రాలతోపాటు వేల సంఖ్యలో మహానందికి తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరి దేవి చేత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కళకళలాడాయి. భక్తులకు క్యూలైన్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పర్యవేక్షిస్తూ స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం భక్తులకు అందే విధంగా చర్యలు చేపట్టారు.

## నాలో శక్తి ఉన్నంతవరకు సిద్దిపేట సేవలోనే ఉంటా: హరీశ్‌రావు



నాలో శక్తి ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజల సేవలోనే ఉంటానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పష్టం చేశారు. సిద్దిపేట విద్యాలయాలకు ఖిల్లాగా మారిందని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని వెయ్యి పడకలకు పెంచుకుని అన్ని సౌకర్యాలను కల్పించామని తెలిపారు. నాలో శక్తి ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజల సేవలోనే ఉంటానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పష్టం చేశారు. సిద్దిపేట విద్యాలయాలకు ఖిల్లాగా మారిందని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని వెయ్యి పడకలకు పెంచుకుని అన్ని సౌకర్యాలను కల్పించామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఇలా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకున్నామని.. ఇంకా చేసేది కూడా చాలా ఉందని అన్నారు. సిద్దిపేట మిలాన్ గార్డెన్ లో సిద్దిపేట పౌండషన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాల పంపిణి కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేట ఫౌండేషన్ అధినేత సాదాత్ నజీర్ ఫౌండేషన్ ను స్థాపించి నిరుపేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని కొనియాడారు. కుల మతాలకతీతంగా పండుగలు వచ్చినప్పుడు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు షాదీ ముబారక్ పథకాన్ని తీసుకువచ్చి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించామని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగితే 13వేల ఆర్థిక సాయంతో పాటు కేసీఆర్ కిట్ అందేదని తెలిపారు. ఇమామ్, మోజోన్లకు జీతాలు ఇచ్చిన మొట్టమొదటి సీఎం కేసీఆర్ అని అన్నారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా 204 మైనారిటీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారని తెలిపారు. నమాజుతో పాటు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్య బోధనను అందించారని పేర్కొన్నారు. ఇందులో ఒక్కొక్క విద్యార్థికి లక్ష రూపాయల చొప్పున ఖర్చు చేశామని చెప్పారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యను ఈ గురుకుల పాఠశాలలో అందించామని తెలిపారు. దీంతో ఇందులో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లుగానే కాకుండాఉన్నత స్థాయి స్థానాల్లో నిలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నెన్నో అబద్ధపు హామీలను ఇచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కు కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే మేం అధికారంలోకి వచ్చాక లక్ష అరవై వేలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆర్థిక సహాయం అందించామని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగితే 13వేల ఆర్థిక సాయంతో పాటు కేసీఆర్ కిట్ అందేదని తెలిపారు. ఇమామ్, మోజోన్లకు జీతాలు ఇచ్చిన మొట్టమొదటి సీఎం కేసీఆర్ అని అన్నారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఇమామ్, మోజోన్ల జీతాలు పెంచుతామని గొప్పలు చెప్పడమే తప్ప ఒక్క రూపాయి కూడా పెంచింది లేదని అన్నారు.లక్ష అరవై వేలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఆర్థిక సహాయం అందించామని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు రేవంత్ సర్కార్ కొత్త పథకాలు ప్రవేశ పెట్టలేదు కానీ కేసీఆర్ ఇచ్చిన పథకాలను సైతం బందు చేస్తున్నదని మండిపడ్డారు.

# 5 రాష్ట్రాల ఎన్నికల దృశ్యం -ఎన్నికల సంఘం

**పల్లె వెలుగు**


ఈ వారంలో ఎప్పుడైనా ఎన్నికల సంఘం శాసనసభ ఎన్నికల షెడ్యూలు ప్రకటిస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తమిళనాడు, అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలలో వివిధ పార్టీలు అభ్యర్థుల ఎంపికను కూడా కొంతవరకూ పూర్తి చేశాయి. ప్రధానమంత్రి, సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సహా సుడిగాలి పర్యటనలు చేసి ప్రచారం సాగిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదలయ్యేలోగా చేయగలిగిన వాగ్దానాల ప్రకటన, పథకాల అమలు కోసం హడావుడి పడుతున్నారు. సిఇసి జ్ఞానేష్ కుమార్‌తో సహా ఆయా రాష్ట్రాలలో పర్యటించిడసమీక్షలు, సన్నాహాలు కానిచ్చేస్తున్నారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాల తరలింపు కూడా వేగంగా జరిగిపోతున్నది. దాదాపు రెండు లక్షల మంది సాయుధ బలగాలు సిద్ధం చేయబడ్డాయి. గతంలో లేకుండా ఇప్పుడు ప్రత్యేక సమస్యగా తయారైన ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్) తతంగం సుప్రీంకోర్టులో సవాలు చేయబడుతున్నది. తమిళనాడు, కేరళ, అస్సాంల సమస్య ఎలాగో అయిందనిపించినా బెంగాల్ మాత్రం మండుతూనే వుంది. ఎందుకు వగరుస్తున్నావంటే ఎల్లుండి కొండెక్కాలని అన్నట్టు ఎన్నికలకు నెలల ముందు నుంచే కేంద్రంలోని బిజెపి, ఆరెస్సెస్ పరివార్ ప్రేరణతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగడం ఈసారి సరికొత్త సమస్యలు సృష్టించింది. దానికి బలమైన కారణాలున్నాయి. మోడీ పదేళ్ల పాలన నేపథ్యంలో 2024 లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. దానికి ముందు రాజ్యాంగ వ్యవస్థలోని ప్రతి అంగమూ దిగ్బంధానికి గురైంది. కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా పెట్టుకుని దాడి చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులు జైల్లపాలైనారు. కాంగ్రెస్, సిపిఐ(ఎం) వంటి రాజకీయ పక్షాలపై కక్ష సాధింపు సాగింది. ఎన్నికల ప్రచారంలో కూడా ప్రతిపక్షానికి సమాన అవకాశం లేకుండా పోయింది. ఎన్నికల కమిషన్ శోచనీయమైన పాత్ర పోషించింది. వెన్నెముక లేని కమిషనర్లతో నియమించబడిన ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమావళి ఘోర ఉల్లంఘనలను శిక్షించడంలో గట్టిగా నిలబడలేక విఫలమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాలలో ముస్లింలపై విషం కక్కుతున్నా హద్దు ఆపూ లేకపోయింది. పోలింగ్ శాతానికి సంబంధించిన లెక్కలను క్రోడీకరించడంలో పారదర్శకత చూపించలేక సందేహాలకూ తావిచ్చింది. ఈ కీలక రాజ్యాంగ వ్యవస్థ విశ్వసనీయతకు విఘాతమేర్పడింది. కార్పొరేట్ మీడియావరణాన్ని పూర్తిగా బిజెపి గుత్తాధిపత్యంలోకి తెచ్చేసుకుంది. సోషల్ మీడియాలోనూ భారీ వనరులు గుమ్మరించింది. ప్రచారంలోనూ ఓటర్లకు పంచిపెట్టడం కోసమూ వేల కోట్లు వెచ్చించింది. ఇంత చేసినా వారు ఆశించిన ఫలితం రాలేదు. 'అబ్ కీ బార్ చార్ సౌ పార్' తలకిందులైంది. 303 స్థానాలున్న బిజెపి సీట్ల సంఖ్య ఈసారి 240కి పడిపోయింది. అంటే 21 శాతం తగ్గింది. ఎన్డీఎకు 292, ఇండియా వేదికకు 234 స్థానాలు వచ్చాయి. చివరకు టిడిపి, జెడియుల మద్దతుతోనే అధికారంలోకి రాగలిగింది. ఒక్క ముక్కలో చెప్పాలంటే మోడీ ప్రభంజనం తలకిందులైంది. కుట్రలు మొదలు లోక్‌సభ ఎన్నికల తర్వాత కీలకమైన శాసనసభ ఎన్నికల పర్వం మొదలైంది. జమ్మ కాశ్మీర్, జార్ఖండ్‌లలో బిజెపి హడావుడి ఫలించలేదు. అక్కడ నేషనల్ కాన్ఫరెన్స్, ఇక్కడ ఇండియా వేదిక విజయం సాధించాయి. దాంతో బిజెపి భయపడిపోయింది. హర్యానా ఎన్నికలలో ఖచ్చితంగా ఇండియా కూటమి వస్తుందని అన్ని సర్వేలు చెప్పినా కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీల సంకుచితత్వం కుమ్ములాటల వల్ల అది జరగలేదు. ఆ పైన ఎన్నికల నిర్వహణపైనా చాలా సందేహాలు వ్యక్తమైనాయి. ఇక ఢిల్లీలోనైతే ఏకంగా ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌నే అరెస్టు చేసి గందరగోళం సృష్టించారు. ఈ కాలమంతటా జమిలి ఎన్నికల మంత్రం వినిపిస్తూనే వున్నారు. అయితే రాజ్యాంగ సవరణ చేయడానికి కావలసిన బలం అప్పుడు బిజెపికి లేదు. కనుకనే రాజ్యాంగంలో ఎక్కడా లేని, చెప్పని సర్ మంత్రం కనిపెట్టారు. బీహార్ ఎన్నికల క్రమంలో అనేక చోట్ల దానివల్ల ఓట్లు కోల్పోయిన పేదలు ఆందోళనలు చేశారు. కానీ ఎవరు పట్టించుకున్నారు? ఆ పైన పోలింగ్ మీదా సందేహాలు, కాంగ్రెస్ ఆర్జెడిల అవకతవకలు అన్నీ కలిపి మళ్లీ నితీశ్ కుమార్ కొనసాగారు. బీహార్ సర్ తంతు కాగానే అస్సాం పైన పడాలి. ఎందుకంటే విదేశీయులను పంపించి వేయాలనే చిచ్చు మొదట రాజుకున్నదే అక్కడ. ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆధ్వర్యంలో ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేష వ్యాఖ్యలు పరాకాష్టకు చేరిందీ అక్కడే. చెప్పాలంటే సరిహద్దు రాష్ట్రమైన అస్సాంలో 1980ల లోనే విదేశీయుల పంపివేత వంటి రాజకీయ ఉద్యమాలు నడిచాయి. విదేశీయులను ఓటేయనివ్వబోమని రంకెలు వేసే హోం మంత్రి అమిత్ షా అక్కడ మాత్రం పూర్తిస్థాయి సర్ లేకుండా చేశారు. తదుపరి జనాభా లెక్కలు తేలేదాకా అక్కడ సర్ అమలు చేయబోమని, చట్టాలు అడ్డు వస్తాయని దాటేసింది ఎన్నికల సంఘం. ఎస్ఐఆర్ అనే సర్ దాకా వెళ్లకుండా ఎస్ఆర్‌తో సరిపెట్టింది. కానీ ఆ గ్యాప్ రాకుండా ముఖ్యమంత్రి పదవి కోసం హిమంత కాంగ్రెస్ నుంచి దూకడం, ఎజిపి బిజెపిని నెత్తిన తెచ్చిపెట్టడం ఈ పరిస్థితికి దారితీసింది. ఆ మూడు రాష్ట్రాలు..తర్వాత బిజెపి చూపు తమకు కొరకరాని కొయ్యల్లాంటి మూడు రాష్ట్రాలపై పడింది. అవే కేరళ, బెంగాల్, తమిళనాడు. అక్కడ మామూలుగా ప్రజలు ఓటేయలేని పరిస్థితిని కల్పించాలి. నోటీసులు, సమీక్షలు లేకుండా ఆదరాబాదరగా ఓట్లను తొలగించవద్దని సుప్రీంకోర్టు కూడా లాంఛనంగా వ్యాఖ్యానించింది. కానీ ఏదో ఒక సాకుతో అదే చేస్తూ చివరకు భారీగా తొలగించారు. బీహార్‌లో మొదలై 12 రాష్ట్రాలలో సాగిన సర్ తతంగం భారత పౌరుల ఓటింగు హక్కుకు పెద్ద ప్రమాదంగా తయారైంది. తొలుత ప్రచురించబడిన బెంగాల్‌లో ఓటర్ల జాబితాలో తొలగింపుల తర్వాత మిగిలిన సంఖ్య 6.56 కోట్లు. సగటున ఓట్లలో 13.5 శాతం లేకుండా పోయాయి. ఆసక్తికరమైందేమంటే ఉత్తర ప్రదేశ్‌లో అత్యధికంగా 2.89 కోట్ల ఓట్లు తొలగించబడటం. తర్వాత స్థానంలోని తమిళనాడులో 90 లక్షల ఓట్లు తొలగించబడ్డాయి. చేర్పులు అతి తక్కువ. అధ్యయనాలు చేసినపుడు ఇసిఐ లెక్కలు, జనాభా లెక్కలకు పొంతన లేదని తేలింది. యు.పి విషయం తీసుకుంటే గ్రామీణ ప్రాంతంలో మూడు కోట్ల ఓట్ల తేడా వచ్చింది. మళ్లీ శాసనసభ ఎన్నికల దగ్గరకు వస్తే. తను ఎన్నడూ గెలవని ప్రధాన శక్తిగా లేని కేరళ, తమిళనాడులలో కాలూనడానికి మామూలు ప్రచారాలు, ఎత్తుగడలు చాలవని బిజెపికి బాగా తెలిసిపోయింది. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌తో కలసి కపట నాటకాలు ఆడి కమ్యూనిస్టులను దెబ్బతీసినా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అయితే అక్కడ మళ్లీ మార్క్సిస్టులు మాత్రం బలపడకుండా చూడాలి. అందుకే టిఎంసి, బిజెపిలు లాలూచీ కుస్తీ చేస్తూ ప్రజలను తికమక పెట్టాయి. ఉద్రిక్తతలు పెంచాయి. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో మతతత్వ రాజకీయాలను కూడా రగిలించాయి. ఈ క్రమంలో ముస్లింల, మహిళల ఓట్లు విపరీతంగా తగ్గించబడ్డాయి. వీటిపై తానే పోరాడుతున్నట్లు మమత బిల్డప్ ఇస్తుంటే పరోక్షంగా ఆమెపైనే విమర్శలు కేంద్రీకరిస్తూ ప్రధాని, హోం మంత్రి పర్యటనలతో రెచ్చగొడుతున్నారు. రెండు పార్టీల రాష్ట్ర నేతలు కూడా అటూ ఇటూ మారిన వారే. కీలక కర్తవ్యాలు కేరళలో పినరయి విజయన్ నాయకత్వంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ప్రజానుకూల



విధానాలతో సమర్థవంతమైన పాలనతో ఆదరణ చూరగొనగలిగింది. గత యాభై ఏళ్ల చరిత్రలో లేని విధంగా వరుసగా రెండోసారి అధికారంలోకి రావడమే అందుకో నిదర్శనం. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష కూటమి యుడిఎఫ్‌కు నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకుడు మణిశంకర్ అయ్యర్ ఇటీవల ఓ సదస్సులో మాట్లాడుతూ పినరయి మళ్లీ అధికారంలోకి వస్తారనే విషయంలో సందేహం లేదని వ్యాఖ్యానించారు. మళయాల మనోరమ సర్వే కూడా విజయన్‌నే ప్రజలు కోరుతున్నట్టు వచ్చింది. ఆరెస్సెస్ దాడులు, మత రాజకీయాలు, కేంద్రం సాగిస్తున్న కుట్రలు గమనించకుండా రాహుల్‌తో సహా ఎల్‌డిఎఫ్ పైనే దాడి కేంద్రీకరించడం దారుణ వాస్తవం. తెలంగాణలో రేవంత్ కాంగ్రెస్ సర్కార్ గొప్పగా పాలిస్తున్నట్టు అక్కడ మళయాల పత్రికలలో భారీగా అడ్వర్టయిజ్‌మెంట్లు గుప్పిస్తున్నారు. మోడీ నిరంకుశ విధానాలపై పోరాడవలసిన అవసరాన్ని ఏమాత్రం గుర్తించకుండా కాంగ్రెస్ స్థానికంగా అధికారంలోకి రావడమే పరమావధిగా వారితో అవకాశవాదంగా చేతులు కలిపిన ఉదంతాలు కూడా వున్నాయి. లోక్‌సభ ఎన్నికలలోనూ స్థానిక ఎన్నికలలోనూ బిజెపికి కొంత ప్రభావం చూపడం, తిరువనంతపురం కార్పొరేషన్ గెల్చుకోవడం ఈ పూర్వ రంగంలో జరిగినవే. వీటిపైన సమీక్ష చేసిన సిపిఎం మరింత పటిష్టంగా యుడిఎఫ్, బిజెపిలను ఓడించి హ్యాట్రిక్ సాధించాలని పట్టుదలగా పనిచేస్తున్నది. తమిళనాడులో సి.ఎం స్టాలిన్ నాయకత్వంలోని డిఎంకె, కాంగ్రెస్, వామపక్షాల కూటమి బలమైందిగా కొనసాగుతున్నది. కమల్‌హాసన్ ఎం.ఎన్.ఎం కూడా జతకలిసింది. ఇక అన్నా డిఎంకెతో జట్టు కట్టి మత రాజకీయాలతో పాగా వేయాలని బిజెపి నానా తంటాలు పడుతున్నది. దళపతి విజరు స్థాపించిన టివికెను కూడా తమతో కలుపుకోవాలని బిజెపి ఒత్తిడి పెట్టినా ఆయన నిరాకరించారు. మాజీ సి.ఎం జయలలిత నెచ్చెలి శశికళ కూడా కొత్త పార్టీ పెట్టారు. ఇన్నిటి మధ్యనా డిఎంకె కూటమికే ఓటర్లు అనుకూలంగా వున్నట్టు సర్వేలు చెబుతున్నాయి. పాండిచ్చేరిలోనూ కాంగ్రెస్ చీలిక వర్గమైన రంగస్వామి కాంగ్రెస్‌తో కలసి పాలన చేస్తున్న బిజెపికి ఈసారి ఎదురుగాలి వీస్తున్నట్టు చెబుతున్నారు. ఇక ఈశాన్య ప్రాంతంలోని అస్సాంలో అచ్చంగా మతోద్రిక్తతలు పెంచడం, అక్కడ మియాలుగా పిలవబడే మైనార్టీలపై విషప్రచారం హిమంత బిశ్వ శర్మ ఏకైక మార్గంగా చేసుకున్నారు. ఈ తరుణంలో కేరళలో ఎల్‌డిఎఫ్‌ను మళ్లీ గెలిపించుకోవడం మొదటి కర్తవ్యం కాగా తమిళనాడులోనూ డిఎంకె, లౌకిక శక్తుల కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవడం అవసరం. బెంగాల్‌లో టిఎంసి, బిజెపిలను తిప్పికొట్టి ప్రజాస్వామిక లౌకిక శక్తులను బలోపేతం చేసుకోవాలి. అస్సాంలో దేశ సమైక్యత, లౌకికతత్వం కోసం నిలబడే బిజెపి వ్యతిరేక శక్తులన్నీ ఒక్క తాటిపైకి వచ్చి పోరాడాలి. ఎన్నికల తేదీల ప్రకటన వచ్చేస్తున్నది గనక ఈ పని మరింత వేగం పుంజుకోవలసి వుంటుంది. అయితే బీహార్‌లో గొప్పగా గెలిచారన్న నితీశ్ కుమార్‌ను గద్దె దింపిన తీరు చూస్తే మిగిలిన ప్రాంతీయ పార్టీలను మోడీ ఏం చేయబోయేది అర్థమవుతుంది. వివిధ ప్రాంతీయ పార్టీలు తగు మెళకువ చూపకపోతే బిజెపి వాటిని కబళించడం ఖాయం. ఈ పోరాటంలో అన్ని లౌకిక పక్షాలు, వామపక్ష ప్రజాస్వామిక శక్తులు ఆ విధమైన విజ్ఞత ప్రదర్శిస్తాయని ఆశిద్దాం.

## కిటకిటలాడిన యాదగిరిగుట్ట.. స్వామిని దర్శించుకున్న 30 వేల మంది భక్తులు

**యాదగిరిగుట్ట, మార్చి14:**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శనివారం సెలవుదినం కావడంతో స్వయంభూ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. తిరుమాడవీధులు, క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల, లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, బస్టాండ్, శివాలయం, వ్రతమండపం భక్తులతో నిండిపోయింది. స్వామివారి ధర్మదర్శనానికి 2 గంటలు, వీవీఐపీ దర్శనానికి గంట సమయం పట్టింది. తెల్లవారు జామునే ఆలయ ద్వారాలు తెరిచిన అర్చకులు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపి స్వామివారి నిజరూప దర్శనాన్ని భక్తులకు కల్పించారు. స్వామి, అమ్మవార్లతోపాటు క్షేత్రపాలకుడికి సహస్రనామార్చన చేసి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. ఉత్సవమూర్తులను ద్వివ మనోహరంగా అలంకరించి గజవాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణ తంతు చేపట్టారు మాడవీధుల్లో సువర్ణమూర్తులను బంగారు పుష్పాలతో అర్చించారు. సాయంత్రంవేళలో శ్రీస్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. రాత్రివేళలో శ్రీస్వామి, అమ్మవార్లకు తిరువారాధన, సహస్రనామార్చన, శయనోత్సవ సేవలు శాస్త్రోక్తంగా జరిగాయి. పాతగుట్ట స్వామివారికి ఆర్జిత సేవలు అత్యంత వైభవంగా సాగాయి. ఉద యం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 30 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం తరపున నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు ముస్లిం సోదరులతో కలిసి ఆమె ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో ఎప్పటి నుంచో మత సామరస్యం వెల్లివిరుస్తోందని పేర్కొన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన ప్రజలు తమ తమ పండుగలను పరస్పర సహకారంతో, సోదరభావంతో కలిసి జరుపుకోవడం నంద్యాల జిల్లా ప్రత్యేకత అని ఆమె తెలిపారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. రంజాన్ మాసం యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ముస్లిం సోదరులు ఈ పవిత్ర మాసంలో పాటించే ఉపవాస దీక్షలు, ఆత్మనిగ్రహం, క్రమశిక్షణ మరియు సేవా భావం సమాజానికి గొప్ప స్ఫూర్తినిస్తాయని ఆమె కొనియాడారు. ఈ పవిత్ర మాసం మనుషుల్లో పరస్పర ప్రేమ, దయ, దాతృత్వ భావాలను పెంపొందించే సమయం అని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మత సామరస్యం, సోదరభావం మరింత బలపడేలా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తోందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు మరియు ఇతర అతిథులకు కలెక్టర్ రాజకుమారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో, ఐక్యంగా కలిసి ముందుకు సాగితేనే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ఆకాంక్షించారు.

# పద్మశాలి మహిళలకు ఘనంగా సత్కారం





**కోసిగి పల్లెవెలుగు :**

కర్నూలు జిల్లా ఆదోని మార్కెండేయ స్వామి దేవాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశం లో పద్మశాలి మహిళా మండలి వారు నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మ శాలి సంఘం మహిళా అధ్యక్షులు శ్రీమతి జెరూబండి శ్యామల గారిని మరియు కార్యదర్శులు శ్రీమతి గుర్రం కృష్ణవేణి, ఇందుమూరి శ్వేత, పోబ్బతి శ్యామల గార్లను మహిళా మండలి వారు ఘనంగా సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శోభా రాణి, సక్కుబాయ్, లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం నందు సహాయ కార్యదర్శులు నీలి లక్ష్మన్న స్వామి, చిలక నిత్యానంద్, బసపతి శ్రీనివాసులు మరియు గోరంట్ల వేణుగోపాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం ప్రచార కార్యదర్శి ప్రెస్ సీనియర్ పాత్రికేయుడు గడ్డం ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం: బాల్క సుమన్

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్-సీపీఐ కూటమి గెలుచుకుందని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్-సీపీఐ కూటమి గెలుచుకుందని పేర్కొన్నారు. మెజారిటీ స్థానాలు గెలుచుకున్నప్పటికీ చైర్‌పర్సన్ ఎన్ని జరకుండా కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసు నేపథ్యంలో




రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు ఇవాళ బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ.. ప్రజాతీర్పునకు వ్యతిరేకంగా దౌర్జన్యంగా చైర్మన్ పీఠం దక్కించుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. గత నెల 16, 17వ తేదీల్లో చైర్‌పర్సన్ ఎన్నిక జరకుండా వివేక్ అడ్డుకున్నారని తెలిపారు. తనతో సహా 25 మంది బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టారని అన్నారు. రెండేళ్లలో సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని విమర్శించారు. మందమర్రి ఏరియాలో కాసిపేట 2 ఇంక్లైన్ బొగ్గు గని తెచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే అని బాల్క సుమన్ తెలిపారు. సింగరేణి ఏరియాలో మూడు వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత నాటి సీఎం కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. మంత్రి వివేక్‌కు ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే కొత్త భూగర్భ గనులు తీసుకురావాలని సూచించారు. హైకోర్టు తీర్పు ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎన్నికను అధికారులు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించాలని కోరారు.

# రాష్ట్రంలో నేడు, రేపు ఉరుములు, మెరుపులతో వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడాని వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నది. తెలంగాణ రాష్ట్రంలో ఆది, సోమవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో 30 నుంచి 40



కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడాని వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నది. ద్రోణి ప్రభావంతో తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి వీస్తున్న తేమ గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై చల్లని గాలులు వీస్తున్నాయని తెలిపింది. ఆదివారం ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడాని వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొన్నది. ద్రోణి ప్రభావంతో తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి వీస్తున్న తేమ గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై చల్లని గాలులు వీస్తున్నాయని తెలిపింది.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



**ఆయన చరిత్రను ప్రతి ఒక్కరు చదవాలి**

**బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు**

**బోయ భీమయ్య**

**బిజెపి మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్**

**నందవరం పల్లె వెలుగు మార్చి 15**

మండల కేంద్రంలో ముత్తన్న థియేటర్ ఆవరణంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పరమహంస ఆదేశాల మేరకు బిజెపి కిసాన్ మోర్చా నందవరం మండల అధ్యక్షులు హాలహర్వి బోయ భీమయ్య,బీజేపీ నందవరం మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపిన వ్యక్తి దీనదయాళ్ అని కొనియాడారు.ఆయన చరిత్రను ప్రతీ ఒక్కరు చదవాలన్నారు.అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నామని అన్నారు. దేశంలో జరుగుతున్న ఎన్నో విషయాలు ఈ కార్యక్రమంతో ప్రజలకు చేరవేస్తున్నారన్నారు. అలాగే మండలంలో ప్రతి గ్రామంలో నాయకులను,కార్యకర్తలను కలుపుకొని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ బిజెపి అధ్యక్షులు విజిఏ దయాసాగర్,మండల బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ గవ్వల నారాయణ,బిజెపి నాయకులు హాలహర్వి అమృత్,దేవపుత్ర,మాల కాశీం,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఏపీ ఎం జె బి గురుకుల పాఠశాల విద్యార్థిని చితకబాదిన పీఈటి మాస్టర్

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



గడివేములకు చెందిన విద్యార్థిని కొమ్ము హేమంత్ అనే విద్యార్థిని 7బి సెక్షన్ సున్నిపెంట ఖజూఎంఎ మహాత్మా గాంధీ జ్యోతి పబ్లిక్ స్కూల్ బిసి బాయ్స్ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని స్కూలుకు సంబంధించిన యాజమాన్యం మరియు సిబ్బంది తిమోతి వ్యాయామ మాస్టారు విద్యార్థిని ఈ విధంగా కొట్టడం వలన ఇప్పుడు అబ్బాయిని తల్లిదండ్రులకు చెబితే మళ్ళీ కొడతాను అని విద్యార్థులను చిత్రహింసలు పెట్టిస్తున్న ఈ మాస్టర్ను విధుల నుంచి తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు చేరేవరకు, మాస్టర్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు సహచర తోటి విద్యార్థులు తల్లిదండ్రులు హాస్టల్లో చాలామంది విద్యార్థులను వ్యాయామ మాస్టర్లు తిమోతి మాస్టర్ వేధిస్తుందని ఆరోపణలు చాలా వస్తున్నాయి, విద్యార్థులను కొట్టిన తర్వాత తల్లిదండ్రులకు సమాచారం ఇస్తే మళ్లీ మీకు కొడతామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు ఇతనిపై తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# హిల్ స్టేషన్‌లో భారత స్టార్ పెళ్లి సందడి షురూ.. కోలాహలంగా హల్దీ వేడుక

**పల్లె వెలుగు దినపత్రిక**



భారత క్రికెటర్ కుల్దీప్ యాదవ్ పెళ్లి సందడి మొదలైంది. ముస్సోరిలోని హిల్ స్టేషన్‌లో కుల్దీప్ వన్షికా సింగ్ ముందస్తు పెళ్లి వేడుక సంబురంగా జరిగింది. కాబోయే భార్యతో కలిసి కుల్దీప్ కొత్త దుసుల్లో మెరిసిపోయాడు. స్థానిక హోటల్‌లో శనివారం హల్దీ కార్యక్రమం ఆద్యంతం కోలాహలంగా సాగింది. ఈ వేడకలో టీమిండియా స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ తెగ సందడి చేశాడు. కుల్దీప్ ముఖానికి పసుపు రాసిన చాహల్.. డోలు బాజాల దరువుకు కాబోయే పెళ్లికొడుకుతో కలిసి స్టెప్పులు వేశాడు. పొట్టి ప్రపంచకప్ కోసం పెళ్లిని వాయిదా వేసుకున్న కుల్దీప్ యాదవ్.. మరొకొన్ని గంటల్లో వివాహ బంధంలో అడుగుపెట్టనున్నాడు. ప్రేయసి వన్షికా సింగ్‌తో శుక్రవారం ఉదయం 11 గంటలకు నిశ్చితార్థం జరిగింది. అనంతరం ముస్సోరిలోని ప్రముఖ హోటల్‌లో శనివారం వీరి పెళ్లి వేడుక అట్టహాసంగా మొదలైంది. హల్దీ వేడుకతో పెళ్లి సంబురాలు షురూ అయ్యాయి.

## దివ్యాంగులంటే సర్కార్‌కు చిన్నచూపు



**ఖైరతాబాద్, మార్చి 14 :**

రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిన్నచూపని దివ్యాంగులు ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో అమలు సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి అధ్యక్షుడు మున్నా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికరంలోకి రాకముందు అనేక హామీలను ఇచ్చిందని, కానీ రెండున్నర సంవత్సరాల కాలంలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి అధ్యక్షుడు మున్నా రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిన్నచూపని దివ్యాంగులు ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో అమలు సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి అధ్యక్షుడు మున్నా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికరంలోకి రాకముందు అనేక హామీలను ఇచ్చిందని, కానీ రెండున్నర సంవత్సరాల కాలంలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. తాము కొత్తగా ఏమీ అడగడం లేదని, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన హామీల గురించే ప్రశ్నిస్తున్నామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4వేల పింఛన్ రూ.6వేలకు పెంచుతామన్నారని, కానీ ఇంత వరకు రూపాయి కూడా పెంచలేదన్నారు. 2016 దివ్యాంగుల చట్టాన్ని అన్ని స్థాయిలో అమలు చేస్తామని, బ్యాక్ ల్యాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారని, అది కూడా అమలుకు నోచుకోలేదన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఓ దివ్యాంగురాలికి ఉద్యోగం ఇచ్చారని, కానీ అది ప్రభుత్వ పర్మినెంట్ కాదని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగమని, అది కూడా గ్యారెంటీ లేని ఉద్యోగం ఇచ్చి దివ్యాంగులకు ఏదో ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పుకొంటున్నారని విమర్శించారు. అనేకమంది దివ్యాంగులు పీజీ, పీహెచ్‌డీలు చేసి హాస్టళ్లలో ఉంటూ కుటుంబాలకు దూరంగా బతుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని బ్యాక్ లాగ్ ఉద్యోగాల్లో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వంద శాతం రాయితీతో బస్సులో ఉచిత బస్సు ప్రయాణం ఇస్తామన్నారని, కానీ ఆ హామీనీ ఇంత వరకు అమలు చేయలేదన్నారు. కనీసం అసెంబ్లీ సమావేశాల్లోనైనా దివ్యాంగుల గురించి మాట్లాడాలని, వారికిచ్చిన హామీలను నెరవేర్చాలని, లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారత దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాజేశ్, చెరుకు నాగభూషణం, నరసింహ, భారతి వల్లభనేని, ప్రసాద్, వంశరాజ్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన టీడీపీ ఎంపీ

## -వేటు వేయాలని వైఎస్ షర్మిల డిమాండ్




**పల్లె వెలుగు మార్చి 15**

ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఒక ఎంపీ అయ్యి ఉండి డ్రగ్స్ పార్టీలో పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఒక ఎంపీ అయ్యి ఉండి డ్రగ్స్ పార్టీలో పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. ఆ ఎంపీపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు దారుణమన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా..? అని ప్రశ్నించారు. తన పార్టీ ఎంపీకి డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా.. ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారని నిలదీశారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా..? అని షర్మిల మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తన ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ చేశారు.

# పీడక పాలన నుంచి'సేవ్ తెలంగాణ' కరువు కాలం

**పల్లె వెలుగు మార్చి 15**

కరువు కాలం మీద పడి తరుముతుంటే.. తెలంగాణ జనం వలవల ఏడ్సుకుంట బొంబాయ్, దుబాయ్ వలసలు పోతున్నప్పుడు చూసి గుండెలు బాదుకున్నోడు కేసీఆర్. పల్లెపల్లెన పల్లేర్ల దారులు..బీడుబారిన పొలాలు.. పొక్కిలైన వాకిళు ..కన్నీరింకిన ముఖాలు చూసి బావురుమన్నోడు కేసీఆర్. కరువు కాలం మీద పడి తరుముతుంటే.. తెలంగాణ జనం వలవల ఏడ్సుకుంట బొంబాయ్, దుబాయ్ వలసలు పోతున్నప్పుడు చూసి గుండెలు బాదుకున్నోడు కేసీఆర్. పల్లెపల్లెన పల్లేర్ల దారులు..బీడుబారిన పొలాలు.. పొక్కిలైన వాకిళు ..కన్నీరింకిన ముఖాలు చూసి బావురుమన్నోడు కేసీఆర్. ఆ వలపోత నుంచి, ఆ దుఃఖధార నుంచి పుట్టిన నినాదమే 'జై తెలంగాణ'. దగాపడిన వర్గాలతో దండుకట్టించి, తిరుగుబాటు జెండా పట్టించి, బరిగీసి కొట్లాడి తెలంగాణ తెచ్చింది కేసీఆర్. ఆయన ఎవరికి జాతిపిత అని ఇప్పుడు అడుగుతున్నవాళ్లు..పల్లెపల్లె పిడికిళ్లెత్తిననాడు ఎక్కడున్నరు? 'సారు'తో గొంతు కలిపి జై తెలంగాణ అని ఒక్కరోజైనా నినదించిండ్రా? ఇయ్యాల పచ్చబడ్డ తెలంగాణ మీద పెత్తనం చేస్తున్నరు. చేయనీ..! జనం బమిసిండ్రు..ఓటేసిండ్రు. అధికారం ఇచ్చిండ్రు. అధికారం దొరికినప్పుడు ఎట్ల చేయాలె? పాడి బర్రె తీరు రాష్ట్రాన్ని సాకి సవరిచ్చి ఇంకింత పెంపు చేయాలె. ఎకరం ఎక్కువ పారించో..బస్తా ఎక్కువ పండించో.. చూపించాలె. గోడు, గోస లేని రాజ్యంగా నిలబెట్టాలె. రెట్టింపు సంక్షేమాన్ని, సంతోషాన్ని నింపాలె, అంతకుముందు పాలించిన పాలకుడిని మరిపించాలె. అగో..! అదీ పరిపాలన తరీక. కాంగ్రెస్ రెండేండ్ల ఏలుబడి ఏం చేసింది? 880 మంది రైతులను మింగింది. 126 మంది పసిపిల్లల చావులతో బడులనే వల్లకాడు చేసింది. తెలంగాణను మళ్లీ మృత్యుముఖంలో నిలిపింది. పల్లెపల్లెన మళ్లీ చావు డప్పు మోగించింది. అయినా ఈ మానవ పెను హననంతో వారికేం పని? ఖజానాల పడ్డ ఇత్తు పడ్డట్టుగా కడగ నాకాలె. అంతో ఇంతో మిగిల్తే ఢిల్లీకి మూట గట్టాలె. అంతకుమించి ఈ తెలంగాణతో వాళ్లకేం పని? ఇక్కడి జీవితాలతో వాళ్లకేం పట్టి? అధికారం అప్పజెప్పిన పొద్దు నుంచి ఈ పొద్దు వరకు గురుకులాలే మృత్యుకుహరాలై..126 మంది పసిబిడ్డల గొంతు నులిమింది. 'సారు' పూనుకొని, సాగును సక్కదిద్ది, సావు కోరల నుంచి రైతును బయటకు తీసినట్టే అనుకున్న ఆనందం కండ్ల ముందే ఆవిరైపోతున్నది. భరోసా దొరకని రైతు మళ్లీ చావు దిక్కే మొగ్గుతున్నడు. మిత్తికి పోయి, అప్పులపాలై బలవన్మరణాల బాట పడుతున్నడు. కేసీఆర్ దిగిపోయే చివరి ఏడాది నాటికి రైతు ఆత్మహత్యలను 56కు కుదించి ఆకుపచ్చ తెలంగాణను కాంగ్రెస్ పాలకుల చేతుల్లో పెట్టిండు. వాళ్లేమో ఈ రెండేండ్లలో 880 మంది రైతు ఆత్మహత్యలను ముందు పెట్టిండ్రు. కట్టుకున్న ఇండ్లను పట్టపగలే పాలకుల బుల్డోజర్ నేలమట్టం చేస్తుంటే దిక్కుతోచక బిక్కచచ్చిన జనం గగ్గోలు పెడుతున్నరు. ఆయన కొలువు కూటం మీదకి ఎక్కిన దినం నుంచి ఖమ్మం జిల్లా వెలుగుమట్ల విధ్వంసం వరకు 4 వేల ఇండ్లు కూలగొట్టినట్టు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ లెక్కలు చెప్తున్నది. మూసీ ప్రక్షాళన పేరుతో మరో 10,017 వేల ఇండ్లు నేలమట్టం చేసేదాకా నిద్రపోమని ఏలికలు గెజిట్ పత్రం పట్టుకొని తిరుగుతున్నరు. సింగపూర్ కన్సల్టెంట్లు రూపొందించిన ప్రజెంటేషన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గాలిలో గ్రాఫిక్స్ మేడలు కడుతుంటే..అచ్చంగా అమరావతి డిజైన్ల చంద్రబాబే పూనినట్టు అనిపించింది. మూసీ బాధిత జనులను, వారికి అండగా నిలిచిన ఉద్యమకారులను గృహనిర్బంధం చేసి శుక్రవారం తాజ్ కృష్ణా హోటల్‌లో కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య చేసిన గ్రాఫికల్ పవర్ పాయింట్‌లో రేవంత్‌లో ఆసాంతం అబ్రకదబ్ర చంద్రబాబు నాయుడే కనిపించాడు. అభివృద్ధిని విస్మరించి, విధ్వంసాలను విస్తరించాలనే కుతూహలాన్ని..ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్‌తో నింపేసిన పవర్ పాయింట్ రంగులరాట్నం బయటపెట్టింది. 2025 డిసెంబర్‌లో రైతుల ఖాతాల్లో జమ చేయవలసిన రైతు భరోసా డబ్బులు 2026 మార్చి వరకు కూడా దిక్కులేదు. ఇంకో నెల రోజులు పోతే ఖరీఫ్ సీజన్ అందుకుంటది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిపోతున్నది. ఎన్ని దేవుండ్ల మీద ఒట్టేసి చెప్పినా..ఇప్పట్లో ఇచ్చే సూచనలైతే కనిపించటం లేదు. 'నేనైతే రైతు భరోసా వేసిన! కానీ రైతుల ఖాతాల్లో పడ్డయో, లేదో నాకైతే తెల్వది' అని ముఖ్యమంత్రి అమాయకపు ప్రకటన వెనుక మర్మమేమిటి? కేసీఆర్ ఉన్నప్పుడు సరిగ్గా నాటుకు, నాటుకు మధ్య రైతుబంధు పడ్డది. రేవంత్‌రెడ్డి వచ్చి ఓటుకు, ఓటుకు మధ్య భరోసా పెట్టిండు. ఎప్పుడు ఓట్లొస్తే అప్పుడు, ఎక్కడ ఓట్లొస్తే అక్కడ నిధులు జమ చేస్తున్నడని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇదే ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు..'కేసీఆర్ రైతుబంధు రూ.5 వేల చొప్పున రెండు పంటలకే ఇచ్చిండు. మూడు పంటలు పండిస్తే మూడుసార్లు రైతుబంధు ఎందుకు ఇస్తలేవు? అతి తెలివి తేటలా?' అని నోటికి ఎంతొస్తే అంత అన్నడు. 'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కౌలు రైతుకు, కమతం రైతుకు ఇద్దరికీ రైతు భరోసా! ఇప్పుడు తీసుకుంటే రూ.10 వేలే! అదే మా ప్రభుత్వం వచ్చాక రైతుభరోసా తీసుకుంటే రూ.15 వేలు!' అని నమ్మబలికిండు. గద్దెనెక్కి అసలు రంగు బయటపెట్టిండు. కౌలు రైతుకు, కమతం రైతుకు ఇద్దరికీ మొండిచెయ్యి చూపించిండు. రేవంత్ పాలనలో అంతమంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం వైపు నుంచి ఒక్క ప్రకటన కూడా లేదు. నిన్నటికి నిన్న ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లోని వెల్కిచర్లలో భగీరథ ప్రయత్నంలో దగాపడిన ఓ కుటుంబం మూకుమ్మడి ఆత్మహత్యకు పాల్పడ్డది. 6 ఎకరాల భూమిలో 300 ఫీట్ల లోతుకు బోరు వేసినా నీళ్లు పడలేదు. భర్త మరో బోరు వేయించేందుకు సిద్ధమైన నేపథ్యంలో అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నామనే భయంతో ఆ రైతు భార్య శైలజ తన ఇద్దరు పిల్లలతో కలిసి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఈ పాటికి పూర్తయి ఉంటే, సాగునీళ్లు అందుంటే..ఆ సావులు ఉండేవా? ఆ సామూహిక హననానికి కారణం కాంగ్రెస్ సర్కార్ కాదా? కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు మొదలు పెట్టారు. 170 టీఎంసీల జలాలను ఒడిసిపట్టి ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో 90 శాతం పనులు పూర్తి చేశారు. మిగిలిన ఇంకో 10 శాతం పనులు ఇప్పటి పాలకులు పూర్తి చేసి ఉంటే పాలమూరు పచ్చబడేది. రైతు ఆత్మహత్యలు ఆగేవి. ఇటువంటి ఆలోచనలు కేసీఆర్ తప్ప ఎవరు చేస్తా రు? 'గాంధీ' కుటుంబానికి కష్టమొస్తే రూ.1,00 0 కోట్లు పోగేసి మూటగట్టి ఢిల్లీకి మోయాలనే ఆలోచన చేస్తారు. కానీ. రైతు కష్టాలు వాళ్లకు ఎందుకు తడుతయ్. ప్రత్యేక రాష్ట్రం వచ్చేనాటికి తెలంగాణలో 294 గురుకులాలు ఉండేవి. పదేండ్లలో కేసీఆర్ వాటిని 1,023 చేసి, పిల్లల ప్రతిభకు పదును పెడితే దేశమంతా తెలంగాణ వైపు చూసింది. ఎంసెట్‌తో సహా, నీట్, జేఈఈ, సీయూఈటీ లాంటి జాతీయ ఎంట్రెన్స్ టెస్టుల్లో గురుకుల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఏడుగురు తెలంగాణ గురుకుల విద్యార్థులు ఆఫ్రికాలోకెల్లా అత్యంత ఎత్తైన కిలిమంజారో పర్వత శిఖరాన్ని అధిరోహించి, ఆ కొండ కొమ్మున 100 అడుగుల జాతీయ జెండా, ఆ పక్కనే కేసీఆర్ చిత్రపటాన్ని నిలబెట్టి సెల్యూట్ కొట్టి గుండెల నిండా గాలి పీల్చుకున్న సన్నివేశాలు చూశాం. ఆ తర్వాత తెలంగాణ గురుకులాల నుంచి పర్వతారోహకులు వరుస కట్టారు. ఇపుడు కాంగ్రెస్ హయాంలో కేవలం రెండేండ్లలో గురుకులాలు ఎకాఎకిన పాతాళానికి దొర్లిపడి మరణం అంచున మూలుగుతున్నయి. చదువుల సంగతి దేవుడెరుగు.. కనీసం విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతున్నది. గురుకులాల్లో కలుషితాహారం, విషపు కీటకాదుల భౌతిక దాడితో విద్యార్థులు తలలు వాలుస్తున్నారు. ఈ రెండేండ్ల కాలంలో 54 మంది బాలికలు, 72 మంది బాలురను గురుకులాలు మింగేశాయి. నిన్నటికి నిన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గుండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో విషాహారం తిని 40 మంది విద్యార్థులు అస్వస్థత బారిన పడ్డారు. అంతకుముందు జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో నెల రోజుల వ్యవధిలో ఆరుగురు విద్యార్థులను పాము కాటేసింది. వీరిలో ఇద్దరు చనిపోయారు. ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థినికి ఎలుకలు కరిచాయి. ఒకసారి రెండుసార్లు కాదు..ఏకంగా 15సార్లు ఎలుకలు కరిచినట్టు చెబుతున్నారు. అయినా ప్రభుత్వం గురుకులాల్లో విద్యార్థుల భద్రత కోసం ఒక్క ప్రణాళిక కూడా రూపొందించిన దాఖలాలు లేవు. పరిపాలనపై ముద్ర వేయడం అంటే సుతారం లేకుండా తెలంగాణ సాంస్కృతిక ప్రతీకలను విధ్వంసం చేయటం కాదు. మూసీ నది ప్రక్షాళన పేరుతో ఇండ్లను ఆగం, అంగడి చేయడమూ కాదు. కపాలంలో మెదడు కరిగేటట్టు రాష్ట్ర వికాసం కోసం ఆలోచనలు చేయటం. కడుపుల పేగులు కదిలే దాకా పనిచేయటం. కడుపు కట్టుకొని నిలబడి వ్యవస్థలను ప్రక్షాళన చేయటం. కూలిపోయిన చెరువులను పునరుద్ధరించటం. నదులకు నడకలు నేర్పి, పరుగెత్తే నీళ్లను కరువు నేల మీదికి మళ్లించటం. బడిపిల్లల భవిష్యత్తుకు హామీ ఇవ్వటం. కరోనా లాంటి విలయం వచ్చినా..మా సీఎం ఉన్నడు..తడకలు అడ్డం పెట్టయినా ప్రళయాన్ని ఆపుతాడనే నమ్మకం, ధైర్యం సామాన్యునిలో కల్పించటం. ఒక్కొక్క రంగాన్ని చక్కదిద్ది జనజీవన ప్రమాణాల్లో మార్పు తీసుకరావడం, అట్టడుగు వ్యక్తి కూడా



పురోగమించగలిగే సాధికార వాతావరణం కల్పించడం. ఎకరాల భూమిలో 300 ఫీట్ల లోతుకు బోరు వేసినా నీళ్లు పడలేదు. భర్త మరో బోరు వేయించేందుకు సిద్ధమైన నేపథ్యంలో అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నామనే భయంతో ఆ రైతు భార్య శైలజ తన ఇద్దరు పిల్లలతో కలిసి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఈ పాటికి పూర్తయి ఉంటే, సాగునీళ్లు అందుంటే..ఆ సావులు ఉండేవా? ఆ సామూహిక హననానికి కారణం కాంగ్రెస్ సర్కార్ కాదా? కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు మొదలు పెట్టారు. 170 టీఎంసీల జలాలను ఒడిసిపట్టి ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో 90 శాతం పనులు పూర్తి చేశారు. మిగిలిన ఇంకో 10 శాతం పనులు ఇప్పటి పాలకులు పూర్తి చేసి ఉంటే పాలమూరు పచ్చబడేది. రైతు ఆత్మహత్యలు ఆగేవి. ఇటువంటి ఆలోచనలు కేసీఆర్ తప్ప ఎవరు చేస్తా రు? 'గాంధీ' కుటుంబానికి కష్టమొస్తే రూ.1,00 0 కోట్లు పోగేసి మూటగట్టి ఢిల్లీకి మోయాలనే ఆలోచన చేస్తారు. కానీ. రైతు కష్టాలు వాళ్లకు ఎందుకు తడుతయ్. ప్రత్యేక రాష్ట్రం వచ్చేనాటికి తెలంగాణలో 294 గురుకులాలు ఉండేవి. పదేండ్లలో కేసీఆర్ వాటిని 1,023 చేసి, పిల్లల ప్రతిభకు పదును పెడితే దేశమంతా తెలంగాణ వైపు చూసింది. ఎంసెట్‌తో సహా, నీట్, జేఈఈ, సీయూఈటీ లాంటి జాతీయ ఎంట్రెన్స్ టెస్టుల్లో గురుకుల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఏడుగురు తెలంగాణ గురుకుల విద్యార్థులు ఆఫ్రికాలోకెల్లా అత్యంత ఎత్తైన కిలిమంజారో పర్వత శిఖరాన్ని అధిరోహించి, ఆ కొండ కొమ్మున 100 అడుగుల జాతీయ జెండా, ఆ పక్కనే కేసీఆర్ చిత్రపటాన్ని నిలబెట్టి సెల్యూట్ కొట్టి గుండెల నిండా గాలి పీల్చుకున్న సన్నివేశాలు చూశాం. ఆ తర్వాత తెలంగాణ గురుకులాల నుంచి పర్వతారోహకులు వరుస కట్టారు. ఇపుడు కాంగ్రెస్ హయాంలో కేవలం రెండేండ్లలో గురుకులాలు ఎకాఎకిన పాతాళానికి దొర్లిపడి మరణం అంచున మూలుగుతున్నయి. చదువుల సంగతి దేవుడెరుగు.. కనీసం విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేకుండా పోతున్నది. గురుకులాల్లో కలుషితాహారం, విషపు కీటకాదుల భౌతిక దాడితో విద్యార్థులు తలలు వాలుస్తున్నారు. ఈ రెండేండ్ల కాలంలో 54 మంది బాలికలు, 72 మంది బాలురను గురుకులాలు మింగేశాయి. నిన్నటికి నిన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గుండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో విషాహారం తిని 40 మంది విద్యార్థులు అస్వస్థత బారిన పడ్డారు. అంతకుముందు జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో నెల రోజుల వ్యవధిలో ఆరుగురు విద్యార్థులను పాము కాటేసింది. వీరిలో ఇద్దరు చనిపోయారు. ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థినికి ఎలుకలు కరిచాయి. ఒకసారి రెండుసార్లు కాదు..ఏకంగా 15సార్లు ఎలుకలు కరిచినట్టు చెబుతున్నారు. అయినా ప్రభుత్వం గురుకులాల్లో విద్యార్థుల భద్రత కోసం ఒక్క ప్రణాళిక కూడా రూపొందించిన దాఖలాలు లేవు. పరిపాలనపై ముద్ర వేయడం అంటే సుతారం లేకుండా తెలంగాణ సాంస్కృతిక ప్రతీకలను విధ్వంసం చేయటం కాదు. మూసీ నది ప్రక్షాళన పేరుతో ఇండ్లను ఆగం, అంగడి చేయడమూ కాదు. కపాలంలో మెదడు కరిగేటట్టు రాష్ట్ర వికాసం కోసం ఆలోచనలు చేయటం. కడుపుల పేగులు కదిలే దాకా పనిచేయటం. కడుపు కట్టుకొని నిలబడి వ్యవస్థలను ప్రక్షాళన చేయటం. కూలిపోయిన చెరువులను పునరుద్ధరించటం. నదులకు నడకలు నేర్పి, పరుగెత్తే నీళ్లను కరువు నేల మీదికి మళ్లించటం. బడిపిల్లల భవిష్యత్తుకు హామీ ఇవ్వటం. కరోనా లాంటి విలయం వచ్చినా..మా సీఎం ఉన్నడు..తడకలు అడ్డం పెట్టయినా ప్రళయాన్ని ఆపుతాడనే నమ్మకం, ధైర్యం సామాన్యునిలో కల్పించటం. ఒక్కొక్క రంగాన్ని చక్కదిద్ది జనజీవన ప్రమాణాల్లో మార్పు తీసుకరావడం, అట్టడుగు వ్యక్తి కూడా మనకు బీడువడ్డ తెలంగాణ వద్దు. నిన్నటి బంగారు తెలంగాణ కావాలి. ఆనాడు సబ్బండ జాతులం, సకల జనులం ఏకమై కేసీఆర్ నాయకత్వంలో జై తెలంగాణ అని ఎట్లైతే నినదించామో.. ఇప్పుడు అదే 'సారు' నాయకత్వంతో 'సేవ్ తెలంగాణ' అని రణనినాదం చేద్దాం. రాష్ట్రాన్ని కాపాడుకుందాం.

# యుద్ధం వల్ల నష్టపోతున్న మత్స్యరంగాన్ని ఆదుకోండి

పల్లె వెలుగు

ఎపి మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో : ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధం వల్ల తీవ్రంగా నష్టపోతున్న మత్స్యరంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. యుద్ధ ప్రభావం వల్ల అంతర్జాతీయ మార్కెట్లో మత్స్య ఎగుమతులు నిలిచిపోవడంతో మత్స్యకారులు తెచ్చే మత్స్య సంపదకు ధరలు లేకుండా పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొంది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె చంద్రశేఖర్, కె శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా అత్యంత ఖరీదైన టూనా, వైట్ పాంప్లెట్, రొయ్యలు, చేపల ఎగుమతులు నిలిచిపోవడంతో ధరలు పతనమయ్యాయని వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో వేల హెక్టార్లలో చేపలు, రొయ్యలను సాగుచేస్తున్న ఆక్వా రైతులు లక్షల్లో పెట్టుబడులు పెట్టి భయాందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. ఎగుమతులు నిలిచిపోవడంతో దేశీయ మార్కెట్లలోనూ డిమాండ్ తగ్గిపోయి చేపలు పాడైపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. దేశీయ మార్కెట్‌ను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని, చేపలను ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అవకాశం ఉన్న ఇతర దేశాల మార్కెట్లను ఎగుమతుల కోసం పరిశీలించాలన్నారు. డీజిల్ కొరతను ఎదుర్కొనేందుకు మత్స్యకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. డీజిల్ సబ్సిడీని రూ. 20కు పెంచాలని కోరారు. జరుగుతున్నాయి. ఈ ప్రక్రియను ఆపరేషన్ ఆకర్ష్‌గా బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నారు. ప్రతిపక్షాన్ని బలహీనపరచడానికి ఎన్నికైన ప్రజాప్రతినిధులను రాజకీయ ఒత్తిడులతో లేదా ఇతర ప్రలోభాలతో పార్టీ మారేలా చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని చెప్తున్నారు.



ప్రజలు ఒక పార్టీకి ఓటు వేస్తే గెలిచిన ప్రతినిధులు మధ్యలో పార్టీ మారితే అది ప్రజల తీర్పును పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టే అవుతుందని వాదిస్తున్నారు. పార్టీ ఫిరాయింపుల పట్ల స్పీకర్ తీసుకున్న నిర్ణయం మూడు ముఖ్యమైన ప్రమాదాలను సూచిస్తున్నది. ప్రజల ఓటు విలువ తగ్గిపోవడం, ప్రజలు ఒక పార్టీకి ఓటు వేసి గెలిపించిన తర్వాత ఆ ఎమ్మెల్యే మరో పార్టీలో చేరితే ప్రజల తీర్పు అర్థం లేకుండా పోయి, రాజకీయ నైతికత దెబ్బతిని, పదవిని కాపాడుకుంటూ పార్టీలు మార్చే రాజకీయ వ్యవస్థపై ప్రజల్లో అవిశ్వాసం పెంచుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు కాకపోతే చట్టాలపై ప్రజలు నమ్మకం కోల్పోతారు. రాజకీయ ఒత్తిళ్లతోనే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మొత్తానికి ఈ తీర్పు ద్వారా ఫిరాయింపులపై చెడు సంప్రదాయానికి స్పీకర్ నాంది పలికారు. స్పీకర్ నిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాల్ చేస్తామని బీఆర్ఎస్ ఇప్పటికే ప్రకటించింది. అవసరమైతే హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపింది. ఈ పోరాటం కేవలం ఎమ్మెల్యేల అనర్హత కోసం మాత్రమే కాదు, ఇది ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటం. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామం ఒక కీలక ప్రశ్నను ముందుకు తెస్తున్నది. ప్రజల ఓటు అత్యంత పవిత్రమైనది. ఆ తీర్పును గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత. పార్టీ ఫిరాయింపులను అంగీకరించకపోతేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. లేకపోతే ప్రజల తీర్పు విలువ తగ్గిపోతుంది. అంతేకాకుండా చట్టసభల్లో చేసిన చట్టాల అమలు సక్రమంగా జరుగకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం సన్నగిల్లుతుంది. తెలంగాణలో ప్రారంభమైన ఈ రాజకీయ, న్యాయ పోరాటం ఇప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే పోరాటంగా కొనసాగనుంది. మధ్యలో పార్టీ మారితే అది ప్రజల తీర్పును పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టే అవుతుందని వాదిస్తున్నారు. పార్టీ ఫిరాయింపుల పట్ల స్పీకర్ తీసుకున్న నిర్ణయం మూడు ముఖ్యమైన ప్రమాదాలను సూచిస్తున్నది. ప్రజల ఓటు విలువ తగ్గిపోవడం, ప్రజలు ఒక పార్టీకి ఓటు వేసి గెలిపించిన తర్వాత ఆ ఎమ్మెల్యే మరో పార్టీలో చేరితే ప్రజల తీర్పు అర్థం లేకుండా పోయి, రాజకీయ నైతికత దెబ్బతిని, పదవిని కాపాడుకుంటూ పార్టీలు మార్చే రాజకీయ వ్యవస్థపై ప్రజల్లో అవిశ్వాసం పెంచుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలు కాకపోతే చట్టాలపై ప్రజలు నమ్మకం కోల్పోతారు. రాజకీయ ఒత్తిళ్లతోనే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మొత్తానికి ఈ తీర్పు ద్వారా ఫిరాయింపులపై చెడు సంప్రదాయానికి స్పీకర్ నాంది పలికారు. స్పీకర్ నిర్ణయాన్ని న్యాయస్థానంలో సవాల్ చేస్తామని బీఆర్ఎస్ ఇప్పటికే ప్రకటించింది. అవసరమైతే హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపింది. ఈ పోరాటం కేవలం ఎమ్మెల్యేల అనర్హత కోసం మాత్రమే కాదు, ఇది ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటం. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామం ఒక కీలక ప్రశ్నను ముందుకు తెస్తున్నది. ప్రజల ఓటు అత్యంత పవిత్రమైనది. ఆ తీర్పును గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత. పార్టీ ఫిరాయింపులను అంగీకరించకపోతేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. లేకపోతే ప్రజల తీర్పు విలువ తగ్గిపోతుంది. అంతేకాకుండా చట్టసభల్లో చేసిన చట్టాల అమలు సక్రమంగా జరుగకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం సన్నగిల్లుతుంది. తెలంగాణలో ప్రారంభమైన ఈ రాజకీయ, న్యాయ పోరాటం ఇప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ప్రజాస్వామ్య విలువలను కాపాడే పోరాటంగా కొనసాగనుంది.

# ఎస్‌పిఇ చట్టాన్ని పునరుద్ధరించాలి -లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ మహాసభ తీర్మానం**

ఒంగోలు సిటీ :

సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ (ఎస్‌పిఇ) చట్టాన్ని పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. రెండు రోజుల పాటు ఒంగోలులో జరిగిన రాష్ట్ర మహాసభ ఆదివారం ముగిసింది. పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. పేదలకు అత్యవసర మందులను ఉచితంగా అందించాలని, మందులు, వైద్య పరికరాలపై విధించిన జిఎస్‌టిని పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు నిర్దిష్టమైన పని విధానాలను రూపొందించాలని, డిజిటలైజేషన్ పేరుతో జరుగుతున్న వేధింపులను నిలిపివేసి వ్యక్తిగత గోప్యతను కాపాడాలని కోరింది. అక్రమ బదిలీలు,




తొలగింపులు ఆపాలని, నకిలీ, నాసిరకం మందుల తయారీ, విక్రయాలను కట్టడి చేయాలని డిమాండ్ చేసింది. యూనియన్ ప్రధాన కార్యదర్శి నివేదికపై వివిధ జిల్లాల నుంచి వచ్చిన దాదాపు 37 మంది ప్రతినిధులు విస్తృతంగా చర్చించి తమ సూచనలు వెల్లడించారు. ప్రత్యామ్నాయ విధానాల కోసం ఉద్యమించాలి : ఎఫ్ఎంఆర్ఎఐ అధ్యక్షులు కృష్ణకాంత్ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తూ హిట్లర్ నియంతృత్వాన్ని గుర్తు చేసే విధంగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలన కొనసాగుతోందని, ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా రాజకీయ పోరాటాలను నిర్మించాల్సిన అవసరం ఉందని ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రెజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎంఆర్ఎఐ) జాతీయ అధ్యక్షుడు కృష్ణకాంత్ పిలుపునిచ్చారు. మహాసభలో ఆయన మాట్లాడుతూ ప్రత్యామ్నాయ విధానాల కోసం ఉద్యమించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం శాసనసభలో తీర్మానించిందని, కమ్యూనిస్టు విధానాలకు ఇది నిదర్శనమని అన్నారు. ప్రజారోగ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఉద్యోగ భద్రత, జీతాలు, అలవెన్సుల కోసం, పని ఒత్తిడిని తగ్గించుకోవడం కోసం, కార్మిక చట్టాల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎపి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాహితం కోసం మందులపై జిఎస్‌టి తగ్గించడంలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ కెసి మాల్యాద్రి, రాష్ట్ర నాయకులు జి మనోహర్ మాట్లాడారు.

# అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం: హరీశ్‌రావు

పల్లె వెలుగు

ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లే, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లే, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన బీసీ డిక్లరేషన్‌కు అతిగతి లేకుండా పోయిందని విమర్శించారు. ఏటా 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తామని మాట తప్పారని అన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల బీసీ వర్గాల ప్రజల అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు హామీ ఇచ్చిన రిజర్వేషన్లపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని అన్నారు. బీసీ సంక్షేమం మాటల్లోనే తప్ప పనుల్లో కనిపించడం లేదనీ, రాబోయే బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, వారంతా ఇప్పుడు తిరగబడే కాలం వచ్చిందని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో క్యాసారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని భావించి రాష్ట్రవ్యాప్తంగా 204 మైనారిటీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు హరీశ్‌రావు తెలిపారు. ఈ పాఠశాలల్లో నమాజుతో పాటు ఇంగ్లీష్ మాధ్యమంలో నాణ్యమైన విద్య అందించామని అన్నారు. ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా విద్య అందించామని తెలిపారు. ఈ గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు మాత్రమే కాకుండా ఉన్నత



స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అబద్ధపు హామీలు ఇచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లక్ష అరవై వేల రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు పార్టీలో చేరిన వారిలో నక్క మల్లేశ్ గౌడ్, కాసా ధనుంజయ్ గౌడ్, నక్క పవన్ గౌడ్, నక్క చరణ్ గౌడ్, నక్క వికాస్ గౌడ్, కాసా వినయ్ గౌడ్, పట్లోళ్ల తిరుపతి రెడ్డి, నక్క వీర స్వామి గౌడ్, నక్క సాయి గౌడ్, బచ్చుగూడెం రాజు గౌడ్, అత్తెల్లి శ్రీకాంత్ రెడ్డి, పెద్దోళ్ల రాజు, ఇతర కార్యకర్తలకు ఉన్నారు.

# గల్ఫ్ యుద్ధం -సమస్యల సుడిగుండం



ఒక దేశంలో జరిగిన సంఘటన మరొక దేశంలో ఆర్థిక ప్రభావాన్ని చూపుతుంది. గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇరాన్–గల్ఫ్ ఉద్రిక్తతలు, చమురు సరఫరా మార్గాల్లో ఏర్పడిన ప్రమాదాలు, సముద్ర మార్గాల్లో అస్థిరత వంటి అంశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఈ ప్రభావం నుంచి భారతదేశం కూడా మినహాయింపు కాదు. ఒక దేశంలో జరిగిన సంఘటన మరొక దేశంలో ఆర్థిక ప్రభావాన్ని చూపుతుంది. గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇరాన్–గల్ఫ్ ఉద్రిక్తతలు, చమురు సరఫరా మార్గాల్లో ఏర్పడిన ప్రమాదాలు, సముద్ర మార్గాల్లో అస్థిరత వంటి అంశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఈ ప్రభావం నుంచి భారతదేశం కూడా మినహాయింపు కాదు. ఆయిల్ ధరల పెరుగుదల నుంచి రైతుల పంట ధరల పతనం వరకు అనేక రంగాలు ఈ సంక్షోభంతో కుదేలవుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు, వస్తువుల ధరలు పెరుగుతాయి. దీనివల్ల ద్రవ్యోల్బణం మరింత ఎక్కువవుతుంది. మన దేశం ఉపయోగించే ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీలో పెద్ద భాగం గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నది. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు ఏర్పడితే ఈ సరఫరా వ్యవస్థ వెంటనే ప్రభావితమవుతుంది. సముద్ర మార్గాల్లో ప్రమాదాలు, షిప్పింగ్ ఖర్చులు పెరగడం లేదా సరుకు రవాణా ఆలస్యం కావడం వల్ల గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దీనివల్ల దేశంలోని అనేక పరిశ్రమలు దెబ్బతింటాయి. ఫర్టిలైజర్ ప్లాంట్లు, కెమికల్ ఇండస్ట్రీలు, పవర్ ప్లాంట్లు వంటి రంగాలు గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంటాయి. ఈ రంగాలకు సరఫరా తగ్గితే ఉత్పత్తి కూడా తగ్గిపోతుంది. చివరికి వ్యవసాయ రంగంపై కూడా దీని ప్రభావం పడుతుంది. ఫర్టిలైజర్ తయారీ తగ్గిపోతే మార్కెట్‌లో ఎరువుల కొరత ఏర్పడుతుంది. ఫలితంగా ఎరువుల ధరలు పెరుగుతాయి. చివరకు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చు పెరిగి ఆహార ధాన్యాల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. చమురు ధరలు పెరిగినప్పుడు భారతదేశానికి ఒక ముఖ్యమైన సమస్య రూపాయి విలువ తగ్గడం. భారత్ తన అవసరాల కోసం భారీగా చమురు దిగుమతి చేసుకుంటున్నది. చమురు ధరలు పెరిగితే మరింత ఎక్కువ డాలర్లు అవసరం అవుతాయి. దీంతో డాలర్‌కు డిమాండ్ పెరిగి రూపాయి విలువ క్రమంగా తగ్గుతుంది. రూపాయి విలువ తగ్గితే విదేశాల నుంచి దిగుమతి చేసే ప్రతి వస్తువు ఖరీదవుతుంది. గల్ఫ్ దేశాలు భారతదేశానికి ఒక అత్యంత ముఖ్యమైన ఎగుమతి మార్కెట్. భారత్ నుంచి పంపే మొత్తం ఎగుమతుల్లో దాదాపు 17 శాతం గల్ఫ్ ప్రాంతానికి వెళ్తాయి. ముఖ్యంగా బాస్మతి బియ్యం, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్, ఎలక్ట్రానిక్స్, నిర్మాణ సామగ్రి వంటి అనేక వస్తువులు గల్ఫ్ దేశాల్లో మంచి డిమాండ్ కలిగి ఉంటాయి. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు ఏర్పడితే సముద్ర మార్గాలు ప్రమాదకరంగా మారుతాయి. గల్ఫ్ దేశాల మరో ముఖ్యమైన అంశం అక్కడ పనిచేస్తున్న లక్షలాది భారతీయులు. గల్ఫ్ ప్రాంతంలో నిర్మాణ రంగం, సేవా రంగం, ఆయిల్, గ్యాస్ పరిశ్రమల్లో పెద్ద సంఖ్యలో భారతీయ కార్మికులు పనిచేస్తున్నారు. వారు ప్రతి సంవత్సరం తమ కుటుంబాలకు పంపే డబ్బు భారత ఆర్థిక వ్యవస్థకు ఎంతో కీలకమైన ఆదాయం. 202425 సంవత్సరంలో విదేశాల నుంచి భారత్‌కు వచ్చిన మొత్తం రెమిటెన్సెస్ దాదాపు 135 బిలియన్ డాలర్లు. ఇందులో గణనీయమైన భాగం గల్ఫ్ దేశాల నుంచే వచ్చింది. గల్ఫ్ ప్రాంతంలో జరిగే యుద్ధ ప్రభావం చమురు ధరల నుంచి ప్రారంభమై ఎగుమతులు, ఉద్యోగాలు, కుటుంబాల ఆదాయం వరకు అనేక స్థాయిల్లో భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. గల్ఫ్ సంక్షోభం ప్రభావం కేవలం పెద్ద పరిశ్రమలపైనే కాకుండా రైతులపై కూడా పడుతున్నది. ముఖ్యంగా దక్షిణాది కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు కొబ్బరి సాగుకు ప్రసిద్ధి. ఈ రాష్ట్రాల నుంచి గల్ఫ్ దేశాలకు పెద్ద మొత్తంలో కొబ్బరి ఎగుమతి అవుతుంది. యుద్ధం కారణంగా ఎగుమతులు నిలిచిపోవడంతో కోట్లాది రూపాయల విలువైన కొబ్బరి కంటెయినర్లు ముంబై, చెన్నై, తూత్తుకూడి పోర్టుల్లోనే నిలిచిపోయాయి. యుద్ధం తాత్కాలిక సమస్యలా కనిపించినా దీని ప్రభావం చాలాకాలం ఉంటుంది. స్టాక్ మార్కెట్‌లో అస్థిరత పెరుగుతుంది. పెట్టుబడిదారులు కొత్త పెట్టుబడులు పెట్టడానికి భయపడతారు. విమానయాన రంగానికి కూడా భారీ నష్టం వాటిల్లుతుంది. కార్ల్ వాన్ క్లాజ్‌విట్జ్ అనే జర్మన్‌లోని ప్రష్యన్ సైనిక కమాండర్ 'యుద్ధం అనేది రాజకీయాలను ఇతర మార్గాల ద్వారా కొనసాగించడమే' అని అన్నాడు. యుద్ధ పరిస్థితులు ఏర్పడితే సముద్ర మార్గాలు ప్రమాదకరంగా మారుతాయి. గల్ఫ్ దేశాల మరో ముఖ్యమైన అంశం అక్కడ పనిచేస్తున్న లక్షలాది భారతీయులు. గల్ఫ్ ప్రాంతంలో నిర్మాణ రంగం, సేవా రంగం, ఆయిల్, గ్యాస్ పరిశ్రమల్లో పెద్ద సంఖ్యలో గణనీయమైన భాగం గల్ఫ్ దేశాల నుంచే వచ్చింది. గల్ఫ్ ప్రాంతంలో జరిగే యుద్ధ ప్రభావం చమురు ధరల నుంచి ప్రారంభమై ఎగుమతులు, ఉద్యోగాలు, కుటుంబాల ఆదాయం వరకు అనేక స్థాయిల్లో భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. గల్ఫ్ సంక్షోభం ప్రభావం కేవలం పెద్ద పరిశ్రమలపైనే కాకుండా రైతులపై కూడా పడుతున్నది. ముఖ్యంగా దక్షిణాది కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు కొబ్బరి సాగుకు ప్రసిద్ధి. ఈ రాష్ట్రాల నుంచి గల్ఫ్ దేశాలకు పెద్ద మొత్తంలో కొబ్బరి ఎగుమతి అవుతుంది. ఈ వాక్యం ప్రపంచ రాజకీయాల సారాంశాన్ని చెప్పేస్తుంది. దేశాలు తమ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను సాధించడానికి యుద్ధాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తాయి. కానీ యుద్ధం ప్రారంభించిన దేశాలు చివరికి సాధారణ ప్రజల జీవితాలను నాశనం చేస్తాయి. యుద్ధం అనేది కేవలం సైనికుల మధ్య జరిగే పోరాటం మాత్రమే కాదు, అది సామాన్య ప్రజల జీవన విధానాన్ని పూర్తిగా మార్చే సంఘటన.

# సిద్దిపేట ప్రజల సేవలోనే ఉంటా: హరీశ్‌రావు

**రంజాన్ తోఫాల పంపిణీలో మాజీ మంత్రి పాల్గొనం**

**సిద్దిపేట అభివృద్ధిపై హరీశ్‌రావు వ్యాఖ్యలు**

**కాంగ్రెస్ హామీలపై విమర్శలు** పల్లె వెలుగు



తనలో శక్తి ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజల సేవలోనే కొనసాగుతానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు స్పష్టం చేశారు. సిద్దిపేట అభివృద్ధికి ప్రజల ఆశీర్వాదమే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. సిద్దిపేట విద్య, వైద్య రంగాల్లో ముందంజలో నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని వెయ్యి పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. సిద్దిపేట మిలాన్ గార్డెన్‌లో సిద్దిపేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఫౌండేషన్ అధినేత సాదాత్ నజీర్ సేవలను ఆయన ప్రశంసించారు. నిరుపేదలకు కుల, మత భేదాలు లేకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. పండుగల సమయంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మైనారిటీల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు హరీశ్‌రావు గుర్తుచేశారు. షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లిం కుటుంబాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగితే 13 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు కేసీఆర్ కిట్ అందించేవారని చెప్పారు. అలాగే ఇమామ్‌లు, మోజోన్లకు జీతాలు ఇచ్చిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని భావించి రాష్ట్రవ్యాప్తంగా 204 మైనారిటీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు హరీశ్‌రావు తెలిపారు. ఈ పాఠశాలల్లో నమాజుతో పాటు ఇంగ్లీష్ మాధ్యమంలో నాణ్యమైన విద్య అందించామని అన్నారు. ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా విద్య అందించామని తెలిపారు. ఈ గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు మాత్రమే కాకుండా ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అబద్ధపు హామీలు ఇచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లక్ష అరవై వేల రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. ఇమామ్‌లు, మోజోన్ల జీతాలు పెంచుతామని చెప్పినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని విమర్శించారు. కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోగా గతంలో అమలులో ఉన్న పథకాలను కూడా నిలిపివేస్తోందని రేవంత్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు.

# డ్రగ్స్ కేసుపై కేటీఆర్ సమాధానం చెప్పాలి: మహేశ్ కుమార్ గౌడ్

**మొయినాబాద్ ఫామ్‌హౌస్ ఘటనపై రాజకీయ దుమారం**

**అసెంబ్లీలో ప్రజా ప్రతినిధులందరికీ డ్రగ్స్ పరీక్షలు**

**చేయాలనే సవాల్... డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం**

**ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యాఖ్య** పల్లె వెలుగు



మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఆయన బృందం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన అంశాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉందని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈగల్ బృందం రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహిస్తూ డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ చర్యల్లో ఎలాంటి రాజకీయ ఉద్దేశ్యం లేదని, సమాజాన్ని డ్రగ్స్ ముప్పు నుంచి రక్షించడమే ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్ మరియు ఆయన అనుచరులు డ్రగ్స్ వినియోగం చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని మహేశ్ గౌడ్ ఆరోపించారు. అవసరమైతే కేటీఆర్ డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సవాల్ విసిరారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా అన్ని పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులందరూ డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేస్తోందని మహేశ్ గౌడ్ తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోయిందని ఆయన ఆరోపించారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

# డ్రగ్ టెస్ట్‌కు సిద్ధం.. కేటీఆర్ స్పష్టం

**మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై తీవ్ర స్పందన**

**అన్ని పార్టీల నేతలు కూడా పరీక్షలు చేయించుకోవాలని**

**సూచన ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని**

**హెచ్చరిక** పల్లె వెలుగు



రాష్ట్రంలో డ్రగ్స్ అంశంపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. బాధ్యత గల ప్రజా ప్రతినిధులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రజల ముందు ఆదర్శంగా ఉండాల్సిన నాయకులు డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలను తీసుకోవడం అత్యంత సిగ్గుచేటు అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవలి కాలంలో తన పేరును అనవసరంగా డ్రగ్స్ కేసులతో అనుసంధానం చేయడం సరైంది కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం ఇలా ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని కేటీఆర్ పేర్కొన్నారు. తాను ఎలాంటి డ్రగ్ పరీక్షకైనా సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ స్పష్టంగా ప్రకటించారు. అవసరమైతే తాను వెంటనే పరీక్ష చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అదే విధంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు కూడా డ్రగ్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు సరైన సందేశం ఇవ్వాలంటే రాజకీయ నాయకులే ముందుగా ముందుకు రావాలని, డ్రగ్స్ వంటి సమస్యలపై స్పష్టమైన వైఖరి చూపాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో డ్రగ్స్ వ్యసనం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజా ప్రతినిధుల బాధ్యత మరింత పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు అవసరమని కేటీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం సమాజం మొత్తం బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వం, పోలీసు విభాగం, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు కలిసి పనిచేస్తేనే ఈ సమస్యను సమర్థంగా ఎదుర్కొనగలమని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, అందుకే దీనిపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. డ్రగ్స్ కేసులు ఎక్కడైనా బయటపడితే తన పేరును లాగడం తగదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేయడం రాజకీయంగా తప్పుడు చర్య అని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. నిజానికి ఎవరికైనా డ్రగ్స్ వ్యవహారంతో సంబంధం ఉంటే దాని మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, కానీ నిరాధార ఆరోపణలతో రాజకీయాలను కలుషితం చేయడం సరైంది కాదని ఆయన వ్యాఖ్యానించారు.ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లే, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం: హరీశ్‌రావు

ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసినట్లే, బీసీలకు ద్రోహం చేశాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన బీసీ డిక్లరేషన్‌కు అతిగతి లేకుండా పోయిందని విమర్శించారు. ఏటా 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తామని మాట తప్పారని అన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం వల్ల బీసీ వర్గాల ప్రజల అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు హామీ ఇచ్చిన రిజర్వేషన్లపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నారని అన్నారు. బీసీ సంక్షేమం మాటల్లోనే తప్ప పనుల్లో కనిపించడం లేదనీ, రాబోయే బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, వారంతా ఇప్పుడు తిరగబడే కాలం వచ్చిందని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు మండల ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో క్యాసారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నక్క మల్లేశ్ గౌడ్, కాసా ధనుంజయ్ గౌడ్, నక్క పవన్ గౌడ్, నక్క చరణ్ గౌడ్, నక్క వికాస్ గౌడ్, కాసా వినయ్ గౌడ్, పట్లోళ్ల తిరుపతి రెడ్డి, నక్క వీర స్వామి గౌడ్, నక్క సాయి గౌడ్, బచ్చుగూడెం ఎల్లయ్య యాదవ్, కాసా రాజు గౌడ్, అత్తెల్లి శ్రీకాంత్ రెడ్డి, పెద్దోళ్ల రాజు, ఇతర కార్యకర్తలకు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం. పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు మున్సిపాలిటీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తెలిపారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో వారి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. అందువల్ల వారి ఆరోగ్యం కాపాడటం కూడా మున్సిపాలిటీ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.పారిశుధ్య కార్మికులు రోజువారీ పనుల్లో భద్రతా నియమాలను పాటిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. అవసరమైనప్పుడు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వారి ఆరోగ్య రక్షణ కోసం ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహించడం అవసరమన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మున్సిపాలిటీ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఇలాంటి వైద్య శిబిరాలను తరచూ నిర్వహిస్తూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తామని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.సిబ్బందికి మందులు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిఎచ్. హన్మంతరెడ్డి,వైస్ ఛైర్మెన్ యం. డి. షఫీ ఉల్లా, 40 వ వార్డు కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి, శానిటేరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ వైద్య అధికారులు,సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖలో నకిలీ సభ్యత్వాలు



ఉచిత సభ్యత్వం పేరుతో రూ 3 వేల నుంచి 5 వేల వరకు వసూలు జిల్లాలోని మత్స్యశాఖ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారుతోంది. మత్స్యకారులకు అవగాహన లేకపోవడంతో వారిని లక్ష్యంగా చేసుకున్న దళారులు,అధికారుల అండతో దోచుకుంటున్నారు. సొంతంగా పుస్తకాల ముద్రణ నకిలీ పుస్తకాలతో మోసం బస్టాండ్, టీస్టాళ్లే అడ్డాలుగా అవినీతి సొమ్ము మార్పిడి అర్హత లేకున్నా లంచమిస్తే చాలు మత్స్యకారులుగా సభ్యత్వం గతంలో ఏసీబీకి పట్టుబడినా మారని అధికారుల వైఖరి జిల్లాలోని మత్స్యశాఖ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారుతోంది. మత్స్యకారులకు అవగాహన లేకపోవడంతో వారిని లక్ష్యంగా చేసుకున్న దళారులు,అధికారుల అండతో దోచుకుంటున్నారు. జిల్లాలో వరుసగా ఏసీబీ అధికారులు దాడులు జరిపి, గతంలో పని చేసిన జిల్లా అధికారులను పట్టుకున్నా వైఖరిలో మార్పు రావడం లేదు. జిల్లాలోని నూతన సభ్యత్వాల కోసం అర్హత కలిగిన మత్స్యకార కుటుంబాలను లక్ష్యంగా చేసుకున్న దళారులు, అధికారులు నకిలీ సభ్యత్వ పుస్తకాలను మత్స్యకారులకు అందించి అందిన కాడికి దోచుకుంటున్నారు. అంతేకాక ఉచితంగా కల్పించాల్సిన సభ్యత్వాలకు ప్రతి సభ్యుడి నుంచి రూ. 3 వేల నుంచి 5 వేల వరకు వసూలు చేస్తున్నారు. లంచాలు అధికంగా ఇచ్చిన వారికి అర్హత లేకున్నా సభ్యత్వం కల్పిస్తూ జేబులు నింపుకుంటున్నారు. లంచాలు చెల్లించిన ఫైల్ వారం పది రోజుల్లోనే పూర్తవుతున్నాయి . పైసలు చెల్లించిన వారి ఫైలు త్వరగా పూర్తి చేసి పైసలు ఇవ్వని వారి ఫైళ్లు మాత్రం మూలకు పడేస్తున్నారనే అరోపణలు ఉన్నాయి. దళారులు వసూలు చేసిన సొమ్మును సిబ్బంది, అధికారులు బస్టాండు, టీ స్టాళ్లే అడ్డాగా పెట్టుకోవడంతో రూ. లక్షలు చేతులు మారుతున్నాయి. రూ.3 నుంచి 5 వేల వసూలు.. లంచాలకు అలవాటు పడిన అధికారులు మత్స్యకారులకు సభ్యత్వాలు కల్పిస్తామని చెప్పి మధ్యవర్తుల ద్వారా ప్రతి సభ్యత్వానికి రూ.3 నుంచి 5 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పేద, మధ్యతరగతికి చెందిన మత్స్యకారుల నుంచి దళారుల ద్వారా ఆ గ్రామంలోని పెద్ద మనుషుల సాయంతో అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అవగాహన లేని మత్స్యకారులు సభ్యత్వాల కోసం తప్పక చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్లు, టీస్టాళ్లలోనే వసూళ్లు.. మత్స్యశాఖలో లంచాలు డిమాండ్ చేస్తున్న అధికారులు, కార్యాలయ సిబ్బంది కలెక్టరేట్‌లో వసూలు చేస్తే సీసీ కెమెరాలో రికార్డు అవుతుందని గమనించి బస్టాండ్లు, టీస్టాళ్లలో వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గుట్టుగా సాగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. అయితే వారు వారు వసూలు చేస్తున్న బస్టాండ్లు, టీస్టాళ్లలో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అవుతున్నాయని గమనించకపోవడం కొసమెరుపు. ఏసీబీకి పట్టుబడినా మారని వైఖరి.. మత్స్యకారులు పెంచుకున్న చేపలను పట్టుకునేందుకు ప్రభుత్వానికి నామమాత్రంగా ఫీజు చెల్లించి అనుమతి పత్రం తీసుకోవాలి. అయితే గతంలో జిల్లా అధికారి ఒకరు అంతకు మించి డిమాండ్ చేయడంతో విసుగు చెందిన మత్స్యకారులు ఏసీబీని ఆశ్రయించి ఆయనను పట్టించారు. మత్స్యకారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com